ANDHRA JYOTI, VIJAYAWADA. Regd.No. [illegible]

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 164

విజయవాడ, డిసెంబరు 16, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

మీకుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం
వారం వారం తప్పక చదవండి.

వెల: 60 పైసలు

మీకు పైసా ఖర్చులేదు!!!

చనిపోయిన వ్యక్తులకు తిరిగి జీవంపోసి, ఒక చిన్న పొగాకులో ఉన్న భోజనాన్ని 5000 మందికి సంతృప్తిగా వడ్డించి, కుష్టు, మూగ, చెవిటి, గుడ్డి, పక్షవాతం మొదలగు వ్యాధులతో బాధపడే వ్యక్తులను క్షణంలో ఆరోగ్యవంతులను చేసిన మహాపురుషుని గురించి తెలిసికోదలచుకున్నారా? అయితే మీ చిరునామా మాకు తెల్పండి.

పూర్తిగా ఉచితంగా (మీకు పోస్టు ఖర్చులు కూడా లేకుండా) ఆ మహా వ్యక్తిని గురించి తెలిపే ఒక అందమైన పుస్తకాన్ని మీకు పంపుతాము. మీకు పైసాకూడా ఖర్చు ఉండదు. నేడే వ్రాయండి.

ఫార్ కార్నర్స్ పోస్టుబాక్సు 315. విజయవాడ-2. FAR CORNERS

రాష్ట్ర వార్షిక ప్రణాళిక పెట్టుబడి 250 కోట్లకు హెచ్చింపుకు యోచన

జనవరి 17న చర్చలకై తాను, ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళనున్నట్లు శ్రీ రంగారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 15—1976-77 రాష్ట్ర వార్షిక ప్రణాళికను 250 కోట్ల రూపాయల పెట్టుబడితో రూపొందించడానికి ప్రభుత్వం సంకల్పించింది. వార్షిక ప్రణాళికపై ప్రణాళికా సంఘంతో చర్చలకు గాను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వచ్చేనెల 17వతేదీన న్యూఢిల్లీ వెళ్ళనున్నారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేటి ఉదయం ఇక్కడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమాలలో ఈ విషయం వెల్లడించారు.

రెండేళ్ళక్రితంతో పోలిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని ఆయన అన్నారు. అయితే బలహీన వర్గాల పంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన బృహత్తర కార్యక్రమాన్ని గణనలోకి తీసుకుంటే, ఈ పరిస్థితి అంత సంతృప్తికరంగా కనిపించబోదని, భూమి సంపదీకి, పేదలకు ఇళ్ళ నిర్మాణానికి అపారమైన నిధులు అవసరం కావడమే ఇందుకు కారణమని ఆర్థిక మంత్రి వివరించారు.

అయితే నాలుగవ ప్రణాళికాకాలానికి రాష్ట్ర వార్షిక ప్రణాళిక కేవలం 90 కోట్లు మాత్రమే వుండగా, ఈ సంవత్సరం 125 కోట్లతో ప్రణాళిక ప్రారంభించి, ఇప్పటికి 190 కోట్లకు పెంచడం జరిగిందని, ఆర్థిక సంవత్సరం ముగిసేవరకి ఈ పెట్టుబడి 200 కోట్లకు పెరగగలదని శ్రీ రంగారెడ్డి చెప్పారు. కేవలం సొంత వనరులను సమీకరించుకోవడం ద్వారానే ఈ హెచ్చింపును రాష్ట్ర ప్రభుత్వం సాధించిందని, అంతేకాక. ఇదివరకటి వలె ఓవర్ ట్రాఫు వలయం నుంచి రాష్ట్రం విముక్తి పొందిందని ఆయన ఆర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ చెప్పారు.

ప్రపంచం బ్యాంకి సహాయంపై వివరణ

ప్రపంచం బ్యాంకి లేదా సౌదీఅరేబియా లేదా కువైట్ రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సమకూర్చే సహాయం ఏదైనా, అది ప్రణాళికేతర ఖర్చులతో వుంటేనే అదనపు సహాయం కిందకు వస్తుందని, ప్రణాళికా విధులలో ఈ మార్గాలనుంచి వచ్చేనిధులను చేర్చితే అది అదనపు సహాయం కాబోదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సహాయం సమకూర్చడానికి వారు అత్యంత ఆసక్తితో వున్నారని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి వర్తమాన సంవత్సరంలో రెండింతలు పెరిగినప్పటికీ, కేంద్రం ఇస్తున్న మొత్తం (దాదాపు 47 కోట్లు) లో మాత్రం పెరుగుదల లేకపోవడం గమనార్హమని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరం ప్రణాళిక మూడురెట్లు పెంచాలని ఆశిస్తున్నందున కేంద్రంవాటా హెచ్చింపాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. హక్సర్‌ను ఇటీవల అయన హైదరాబాద్ వచ్చిన ప్పుడు కోరడం జరిగిందని, ఆయన ఈ కోర్కె పట్ల సానుభూతి, సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, అది ఏ విధంగా ఫలిస్తుందో ఢిల్లీలో తాము జరపబోయే చర్చలలో స్పష్టపడుతుందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

పత్రికా రచయితలకు విజ్ఞప్తి

అంతకుముందు శ్రీ రంగారెడ్డి ముందుగా సిద్ధం చేసుకున్న ప్రసంగాన్ని సభలో చదివారు. సమాజ సేవకు అంకితమైన "సోషల్ సైంటిస్టు"గా జర్నలిస్టును ఆయన అభివర్ణిస్తూ నిర్మాణాత్మక ప్రవృత్తి వైపు పాఠకులను మళ్ళించడానికి, గ్రామీణ ప్రజల కార్యకలాపాలను వెలుగులోకి తేవడానికి వారు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల "కుక్కగొడుగుల్లా" వచ్చి కలు పెల్లుబుకుతున్నాయని, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు, సహాయాన్ని పొందడమే ప్రధానలక్ష్యంగా అవి పుడుతున్నాయని, మొదటి సంచికలోనే అవి అంతర్ధానమై పోతున్నాయని ఆయన విమర్శించారు. కొన్ని పత్రికలు స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగంచేయడం, నిందలు, వ్యక్తిగత దూషణలకు దిగడంవల్లనే, కొంత బాధ్యత, ఆత్మనిగ్రహం అలవరచుకునేటట్టు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య రక్షణకు ఆత్మనిగ్రహం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

సభకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ సి. వి. రాజగోపాలరావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షుడు శ్రీ కూచి గోపాలకృష్ణ స్వాగతం పలికారు. కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

విలేకరులతోపాటు ఇతర జర్నలిస్టులకు కూడా ఐదు కన్సెషనులు యిచ్చే విషయం ఎరిశీలించగలమని వినతి పత్రంలోని కోర్కెలకు సమాధానంగా హామీ ఇచ్చారు. విజయవాడలోని జర్నలిస్టులు అందరూ ఒకేచోట స్థలం ఎన్నుకుంటే స్థలాలు యిచ్చేవిషయం పరిశీలిస్తామని ఆయన సలహా ఇచ్చారు, ప్రెస్‌క్లబ్‌కు ఆర్థికసహాయం సమకూర్చాలన్న విషయం తప్పక పరిశీలించగలమని కూడా ఆయన వాగ్దానం చేశారు.

ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ టి. వి. విఠల్ వందన సమర్పణ చేశారు.



కువైట్ పెట్రోలు శాఖ మంత్రి అబ్దుల్ ముట్టాలెబ్ అల్‌కజేమీ ప్రధాని శ్రీమతి గాంధిని మొన్న న్యూఢిల్లీలో కలుసుకొన్నప్పటి చిత్రం

"వ్యవసాయాభివృద్ధి రేటు 4-5 శాతం వరకు వుండాలి"

దారిద్ర్యం నిర్మూలనకు కేంద్ర నిపుణుని సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 15— ప్రపంచ బ్యాంకి గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధి నివేదికను నేడు విడుదలచేసింది. 1975 జులైనుంచి ప్రారంభమై 1979 జూన్‌తో ముగిసే అయిదు సంవత్సరాల పరపతి విధానాన్ని వివరించింది. ఈ విధానంవల్ల 200 గ్రామీణ అభివృద్ధి పథకాలు అమలులోకి వస్తాయి. ఈ పథకాలు ఉత్పత్తి పెరుగుదలకు పది కోట్ల మంది జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహదం చేస్తాయి.

ఆర్థికంగా లాభకరమైన ఫలితాలను విరుపేదల ఆదాయం, ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యాన్ని మిళితం చేయడం సాధ్యమని బ్యాంకి శాఖల పెట్టుబడులతో అమలు జరుగుతున్న పథకాలు నిరూపించినట్టు ఆ నివేదిక పేర్కొన్నది.

పేద దేశాలలో సన్నకారు రైతు పంట దిగుబాటును పెంచుకొనడానికి తగు వ్యూహాన్ని రూపొందిస్తూ 1973లో బ్యాంకి ప్రెసిడెంట్ ప్రకటన చేసినప్పటినుంచి గ్రామీణాభివృద్ధికి బ్యాంకి శాఖల పెట్టుబడులు నాలుగు రెట్లు పెరిగాయి.

1975లో బ్యాంకి పరపతులను పరిశీలించగా బ్యాంకి, సరళమైన షరతులపై అప్పులు యిచ్చే అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వ్యవసాయ రంగం, గ్రామీణాభివృద్ధి పథకాలకు ఇచ్చిన 80 శాతం ఋణాలలో హెచ్చు భాగం విరుపేదలైన గ్రామీణులకే దక్కినట్టు విదితమవుతోంది.

వచ్చే అయిదు సంవత్సరాలలో బ్యాంకి ఋణ కార్యక్రమం స్వల్పాదాయ వర్గాలకే ప్రాముఖ్యమిస్తుంది.

వాయిలార్ రామవర్మ స్మారకనిధి వసూళ్ళు 1.25 లక్షలకు మించినట్టు త్రివేంద్రం వార్త.

ఇండియాలో పుస్తక ప్రచురణ తగ్గుదల

కలకత్తా, డిసెంబరు 15— ఇండియాలో 1974-75 లో అంతకుముందు సంవత్సరం కన్నా తక్కువ పుస్తకాలు ప్రచురితమయ్యాయి.

జాతీయ గ్రంథాలయం వర్గాల నుంచి లభించిన లెక్కల ప్రకారం 1974-75లో 16,182 పుస్తకాలు ప్రచురితమయ్యాయి. అంతకుముందు ఏడాది 17,600 పుస్తకాలు ప్రచురించారు.

ప్రచురణ తగ్గిపోవడానికి కారణం 1974-75లో కాగితం సంక్షోభమేనని నిపుణులు పేర్కొన్నారు. ఈ ఏడాది కాగితం పరిశ్రమ సంక్షోభాన్ని అధిగమించినందున ఎక్కువ సంఖ్యలో పుస్తకాలు ప్రచురితం కాగలవని కూడా భావిస్తున్నారు.

1974-75లో పుస్తక ప్రచురణ తగ్గినప్పటికీ, పంజాబ్, ఒరిసా, తెలుగు భాషలలో మాత్రం పెరిగింది. ఇంగ్లీషు పుస్తకాల ప్రచురణ కూడా పెరిగింది.

1973-74 లో 7318 పుస్తకాలు ఇంగ్లీషు భాషలో ప్రచురితంకగా 1974-75 లో 8171 పుస్తకాలు ప్రచురించారు.

తెలుగులో 1973-74 లో కన్న 1974-75 లో 697 పుస్తకాలు అధికంగా అచ్చాయ్యాయి.

పిల్లల పుస్తకాల ప్రచురణ పెరిగింది.

అంగోలాలో చైనా మద్దతుగల పార్టీకి అమెరికా సహాయం

న్యూయార్క్, డిసెంబరు 15—కల్లోలంగా వున్న అంగోలాలో చైనా మద్దతు ఇస్తున్న విమోచన సంస్థకు అమెరికా సైనిక సహాయం చేస్తున్నట్టు వాషింగ్టన్‌లోని అధికారవర్గాలు తెలిపాయి.

"పాప్యులర్ మూవ్‌మెంట్‌కు రహస్యంగా సహాయం చేసేదని, అయితే జోనాస్ సవుంబి నాయకత్వంగల నేషనల్ యూనియన్‌కు సహాయం చేయాలని అమెరికా నిర్ణయించుకొనడంతో రహస్యం ఎం. పి. ఎల్. ఎ. కు సైనిక సహాయం అధికం చేయడం ప్రారంభించిందని ఈ వర్గాలు తెలిపాయి.

జోనాస్‌సవుంబి పెక్కు సంవత్సరాలుగా చైనా నుంచి సహాయం పొందుతున్నాడు. ఇటీవల తనను సమర్థిస్తున్న ఆఫ్రికా దేశాలు, అమెరికా నుంచి సహాయాన్ని ఆయన ఆర్థించాడు.

సవుంబి వర్గానికి 30 లక్షల డాలర్ల విలువైన ఆయుధాలను సి. ఐ. ఎ. సహాయం చేయడానికి ఈఏడాది ఏప్రిల్‌లో ఫోర్డు ప్రభుత్వం అనుమతించింది.

సి. ఐ. ఎ. అంగోలాలో మరొక వర్గమైన నేషనల్ ఫ్రంట్‌కు కూడా 1960 నుంచి సహాయం చేస్తున్నది. జైర్ ప్రభుత్వం ద్వారా ఈ సహాయం చేస్తున్నారు.

ఐదవ ప్రణాళికలో 70 లక్షల సన్నకారు రైతులకు సహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 15—అయిదవ ప్రణాళికా కాలంలో దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధికి అమలుపర్చే పథకాల వల్ల 70 లక్షలమంది సన్నకారు మధ్యతరహా రైతులకు ప్రయోజనం కల్గుతుంది.

ప్రణాళికలోని గ్రామీణాభివృద్ధి, దానికి సంబంధించిన రంగాలకు ప్రాధాన్యం వుంటుందని నేడిక్కడ విడుదలైన అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఈ కార్యక్రమాలకు 167 కోట్లు అయిదవ ప్రణాళికలో కేటాయింపబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు అంతే మొత్తాన్ని కలుపుతాయి. ఈ ప్రణాళికలోనే దుర్భిక్షానికి గురయ్యే జిల్లాలని భావించబడిన 74 జిల్లాల అభివృద్ధికి బ్యాంకులు ఇచ్చిన 500 కోట్లు వ్యయం చేస్తారు.

ఐదవ ప్రణాళికా కాలంలో ఇరిగేషన్ క్రింద మూడు లక్షల హెక్టార్లలో సాగుబడి, అరు లక్షల హెక్టార్లలో అడవుల పెంపకం జరుగుతుంది.

రాష్ట్రంలో ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థచే ఇప్పటికి 71 వేల టన్నుల బియ్యం సేకరణ

ధాన్యం కొనుగోలుకు మిల్లర్లకు ఋణాలివ్వగలమని అధికారి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 15— ఆంధ్రప్రదేశ్‌లో నవంబరు ఒకటవ తేదీనుంచి ఇప్పటివరకు 83 వేల టన్నుల బియ్యం సేకరణ జరిగిందని, ఇందులో ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ 71 వేల టన్నులు సేకరించిందని ఎఫ్. సి. ఐ. సీనియర్ మేనేజర్ శ్రీ కె ఆర్. వేణుగోపాల్ నేడు వెల్లడించారు.

ఆహార వాణిజ్య సంస్థ గిడంగులలో 5.43 లక్షల టన్నుల బియ్యం నిల్వచేయవచ్చునని. ఈ ఏడాది ఏడి లక్షలటన్నుల బియ్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నందువల్ల మరి లక్ష టన్నుల బియ్యం నిల్వకు ఏర్పాట్లు జరుగుతున్నవని ఆయన వివరించారు.

1.5 కోట్ల రూపాయల ఖర్చుతో 80 వేల టన్నుల నిల్వలకు గిడ్డంగుల నిర్మాణానికి అనుమతి వచ్చింది. వచ్చే మే నెలలో పని ప్రారంభం కాగలదని ఆయన వెల్లడించారు.

మిల్లర్లకు ఋణాలు

మిల్లర్ బ్యాంకి గ్యారంటీ ఇచ్చిన పక్షంలో ఆహార ధాన్యాల కొనుగోలుకు వారికి ఋణాలు ఇవ్వాలని ఎఫ్. సి. ఐ. నిర్ణయించినట్టు ఆయన తెలియజేశారు.

కొత్త ప్రాంతాలలో ఆధునిక మిల్లులు

ఇటీవల కొత్తగా నాగులోకి వచ్చిన ప్రాంతాలలో ఆధునికమిల్లులను ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించినట్టు కూడా శ్రీ వేణుగోపాల్ పేర్కొన్నారు.

ఆహార వాణిజ్య సంస్థ ఇప్పటికి సత్తెనపల్లి, నెలూరు, నిజామాబాదు, మిర్యాలగూడాలలో అట్టి మిల్లులను స్థాపించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆహార వాణిజ్య సంస్థ గిడ్డంగులలో 80 వేల టన్నుల గోధుమ నిల్వలు కలవని ఆయన తెలియజేశారు. ఆహార వాణిజ్య సంస్థ రైతులవద్ద నేరుగా గోధుమ కొనుగోలు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తి సహకారం పున్నందుకు శ్రీ వేణుగోపాల్ హర్షం వెలిబుచ్చారు. వ్యాగన్‌ల పరిస్థితి పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ, బాగానే వున్నదని కూడా ఆయన వివరించారు.

దరల మద్దతు విధానం క్రింద కొనుగోళ్ళ గురించి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ పథకం క్రింద 1443 టన్నులు కొనుగోలు చేసినట్టు శ్రీ వేణుగోపాల్ చెప్పారు. ఈ పథకం క్రింద 116 కొనుగోలు కేంద్రాలను తెరవడం జరిగిందని, దీనివల్ల సత్ఫలితాలు చేకూరాయని ఆయన తెలియజేశారు.

క్వింటాల్ ధాన్యం కంట్రోల్ ధర 74 కాగా అది 60 రూపాయలకు పడిపోయిందని, అయితే, ఇప్పుడు కొనుగోలు కేంద్రాలు తెరవడంవల్ల ధాన్యం ధర కంట్రోల్ ధరకంటె పెరిగిందని శ్రీ వేణుగోపాల్ వివరించారు.

డెమొక్రాట్ ఓటర్లలో హంఫ్రీకి ఆధిక్యత

న్యూయార్క్, డిసెంబరు 15—1976 ప్రెసిడెంట్ ఎన్నికలలో పెనెటరు హ్యూబర్ట్ హంఫ్రీని మొదటి అభ్యర్థిగా డెమొక్రాట్ ఓటర్లు ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన గాలప్ పోల్ ఫలితాన్నిబట్టిఈవిషయం తెలిసింది.

మాజీ ఉపాధ్యక్షులయిన హంఫ్రీ తన అభ్యర్థిత్వాన్ని ఇంతవరకు ప్రకటించలేదు.

రిపబ్లికన్ అభ్యర్థిగారోనాల్డురేగన్‌పై ప్రెసిడెంట్ ఫోర్డ్ ఆధిక్యత సాధించగలరని ఐదుగురు రిపబ్లికన్ పార్టీనాయకులకుగాను నలుగురు అభిప్రాయం వెలిబుచ్చారు.

ఇండియా, ఈజిప్టు వాణిజ్య చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 15- ఇండియా, ఈజిప్టుల మధ్య వాణిజ్య సంభాషణలు నేడిక్కడ ప్రారంభమైనవి.

ఈజిప్టు ప్రతినిధి వర్గానికి విదేశీ వాణిజ్యశాఖ సహాయ కార్యదర్శి షుక్రీ-ఎల్-నహర్ నాయకత్వం వహించగా, భారత ప్రతినిధివర్గానికి విదేశ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ పి.సి. అలెగ్జాండర్ నాయకత్వం వహించారు.

ఈజిప్టు ప్రతినిధి వర్గానికి డాక్టర్ అలెగ్జాండర్ స్వాగతం చెబుతూ రెండుదేశాల మధ్య చాలాకాలంగావున్న స్నేహ సంబంధాల దృష్ట్యా వాణిజ్యాన్ని విస్తృతపరచవలసివుంటుందని అన్నారు.

రెండు దేశాలమధ్య వాణిజ్యం దీర్ఘకాలం జరగడానికి వీలుగా, ఇందుకు అవరోధంగా వున్న సమస్యలకు దీర్ఘకాలిక ప్రాతిపదికపై పరిష్కారం కనుగొనాలని ఆయన అన్నారు.

భారత ప్రతినిధివర్గానికి షుక్రీ ఎల్. నహర్ కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న సంవత్సరాలలో రెండుదేశాలమధ్య ఏర్పడ్డతీరులో వాణిజ్యం జరగాలన్న అంశాన్ని రెండుదేశాల ప్రతినిధివర్గాలు పరిశీలించగలవని అన్నారు.

మూడు నాలుగేళ్లలో రాష్ట్రంలో అన్ని మైనర్ ఇరిగేషన్ పథకాల నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15 — రాష్ట్రంలో చిన్న తరహా నీటిపారుదల పథకాలక్రింద 1975-76 సంవత్సరానికి 1080.80 లక్షల రూపాయలు కేటాయించినట్టు ఆ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి వెల్లడిచేశారు.

మంత్రి శ్రీ వెంకటరెడ్డి నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాటాడుతూ, గత సంవత్సరం ఈ పద్దుకింద 376.27 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టామనిఅన్నారు.

కేటాయించిన మొత్తంలో ఇంతవరకు 242.10 లక్షలు ఖర్చుపెట్టడం జరిగిందని, 150 ప్రాజెక్టులు పూర్తి చేశామని మంత్రి చెప్పారు. వీటివల్ల 76,314 ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించినట్టు ఆయన తెలియజేశారు.

కేటాయించిన మొత్తంలో 330.38 లక్షలు ప్రణాళికలో కేటాయించడం జరిగింది. పట్నూత్ర పథకం క్రింద కేంద్రం విడుదల చేసినదానిలో 599 లక్షల రూపాయలు, నిరంతరం కరవు ఎదుర్కొనే ప్రాంతాల సహాయ పథకంక్రింద 151.42 లక్షలు మంజూరు అయినట్టు మంత్రి తెలియజేశారు.

చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రణాళికాసంఘం అధికఖర్చుపెడుతున్నందువల మన రాష్ట్రంలో నీటికి ఎక్కువ మొత్తం కేటాయించి, రానున్న మూడు నాలుగు సంవత్సరాలలో చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టులన్నీ చేపట్టి, పూర్తిచేయాలన్న సంకల్పం ప్రభుత్వానికి కలదని మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి వివరించారు.

అయిదవ ప్రణాళికా కాలంలో చిన్న తరహా నీటి పారుదల పథకాలకు 26.86 కోట్లు వ్యయం అయ్యే 1 612 ప్రాజెక్టులు చేపట్టాలన్న ప్రతిపాదన వున్నదని, దీనివల్ల 2 08.165ఎకరాలకు అదనంగా నీటి సౌకర్యం. 1 78 300 ఎకరాలకు నీటి సరఫరా స్థిరీకరణచేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి చెప్పారు.

ఈ నెల మొత్తంలో పట్నూత్రపథకం క్రింద 21.49 కోట్ల రూపాయలు కేటాయించినట్టు ఆయన వివరించారు.

పట్నూత్ర పథకంక్రింద, కేంద్ర ప్రభుత్వం విడుదలచేసిన నిధులలో 1975-76 సంవత్సరానికి 599 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇందులో 228.76 లక్షలు 1974-75 లో ఖర్చుపెట్టకుండా మిగిలిందని కూడా చెప్పడం జరిగిందని మంత్రి తెలియజేశారు సంవత్సరాంతంలో విడుదల చేయడంవల్ల, గత సంవత్సరం ఖర్చుపెట్టలేకపోయామని అందువల్ల యీ సంవత్సరం ఖర్చుపెట్టాలని నిశ్చయించినట్టు మంత్రి చెప్పారు.

ఇంతవరకు నిర్మాణం పూర్తికాకుండా మిగిలిపోయిన 736 ప్రాజెక్టులలో 590 ప్రాజెక్టుల పని ప్రారంభించడం జరిగిందని. 1975-76 సంవత్సరంలో మూడు నెలలు 642 పథకాలు చేపట్టాలన్న నిర్ణయం వుంది. కాని, వీటిలో 79 పథకాలకు మాత్రం ప్రణాళికాసంఘం నుంచి ఇంతవరకు ఆమోదం లభించింది. వీటిలో 52 ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందని. పట్నూత్ర పథకం క్రింద కేటాయించిన 599 లక్షల రూపాయలలో గత నవంబరునాటికి 131.30లక్షలు వెచ్చించి 313 పథకాలు చేపట్టామని, 75.726 ఎకరాలు అదనంగా యని మంత్రి శ్రీ వెంకటరెడ్డి చెప్పారు, వాటివల్ల సాగునీరు చెప్పారు.

జె. పి. ఆరోగ్య పరిస్థితి

బొంబాయి, డిసెంబరు 15— సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గతరాత్రి విశ్రాంతిగా వున్నారని, బాగా నిద్రపోయారని నేటి ఉదయం ఇక్కడి జనలోక్ అనుపత్రి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన అనుపత్రి బాల్కనీలో కొద్దిసేపు గడిపారని, ఉదయం మామూలుగా ఉపాహారం తీసుకున్నారని కూడా ప్రకటనలో వుంది. ఆయన ఉల్లాసంగా వున్నారు.

ఆస్కార్ ఫిషర్ స్వదేశం పయనం

న్యూఢిల్లీ, డిసెంబరు 15— తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి ఆస్కార్‌ఫిషర్ ఇండియాలో అయిదు రోజులు గడిపిన తర్వాత నేడిక్కడి నుంచి బయలుదేరి స్వదేశం వెళ్ళారు. అయన ఇక్కడ వుండగా రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాల గురించి చర్చలు జరిపారు.

జనవరి 5న పార్లమెంట్ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 15 — పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశం జనవరి 5వ తేదీన ప్రారంభమౌతుంది

1976లో పార్లమెంట్ మొదటి సమావేశం ఇదేకాబట్టి ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రసంగిస్తారు.

ఈ సమావేశం జనవరి 30వ తేదీ వరకు జరుగుతుంది.

ఉభయ సభల సంయుక్త సమావేశంలో జనవరి అయిదవ తేదీన రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత ఉభయ సభలు అధికార, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తాయి. సమావేశంలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం కూడా వుంటుంది.

గత ఆగస్టు నెల్లో మంటు సమావేశం ముగిసిన తర్వాత రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సులను ఈ సమావేశంలో ఆమోదించడంవలనే వుంటుంది.

రాష్ట్రంలో ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థచే ఇప్పటికి 71 వేల టన్నుల బియ్యం సేకరణ

ధాన్యం కొనుగోలుకు మిల్లర్లకు ఋణాలివ్వగలమని అధికారి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 15— ఆంధ్రప్రదేశ్‌లో నవంబరు ఒకటవ తేదీనుంచి ఇప్పటివరకు 83 వేల టన్నుల బియ్యం సేకరణ జరిగిందని, ఇందులో ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ 71 వేల టన్నులు సేకరించిందని ఎఫ్. సి. ఐ. సీనియర్ మేనేజర్ శ్రీ కె ఆర్. వేణుగోపాల్ నేడు వెల్లడించారు.

ఆహార వాణిజ్య సంస్థ గిడంగులలో 5.43 లక్షల టన్నుల బియ్యం నిల్వచేయవచ్చునని. ఈ ఏడాది ఏడి లక్షలటన్నుల బియ్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నందువల్ల మరి లక్ష టన్నుల బియ్యం నిల్వకు ఏర్పాట్లు జరుగుతున్నవని ఆయన వివరించారు.

1.5 కోట్ల రూపాయల ఖర్చుతో 80 వేల టన్నుల నిల్వలకు గిడ్డంగుల నిర్మాణానికి అనుమతి వచ్చింది. వచ్చే మే నెలలో పని ప్రారంభం కాగలదని ఆయన వెల్లడించారు.

మిల్లర్లకు ఋణాలు

మిల్లర్ బ్యాంకి గ్యారంటీ ఇచ్చిన పక్షంలో ఆహార ధాన్యాల కొనుగోలుకు వారికి ఋణాలు ఇవ్వాలని ఎఫ్. సి. ఐ. నిర్ణయించినట్టు ఆయన తెలియజేశారు.

కొత్త ప్రాంతాలలో ఆధునిక మిల్లులు

ఇటీవల కొత్తగా నాగులోకి వచ్చిన ప్రాంతాలలో ఆధునికమిల్లులను ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించినట్టు కూడా శ్రీ వేణుగోపాల్ పేర్కొన్నారు.

ఆహార వాణిజ్య సంస్థ ఇప్పటికి సత్తెనపల్లి, నెలూరు, నిజామాబాదు, మిర్యాలగూడాలలో అట్టి మిల్లులను స్థాపించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆహార వాణిజ్య సంస్థ గిడ్డంగులలో 80 వేల టన్నుల గోధుమ నిల్వలు కలవని ఆయన తెలియజేశారు. ఆహార వాణిజ్య సంస్థ రైతులవద్ద నేరుగా గోధుమ కొనుగోలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తి సహకారం వున్నందుకు శ్రీ వేణుగోపాల్ హర్షం వెలిబుచ్చారు. వ్యాగన్‌ల పరిస్థితి పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ, బాగానే వున్నదని కూడా ఆయన వివరించారు.

దరల మద్దతు విధానం క్రింద కొనుగోళ్ళ గురించి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ పథకం క్రింద 1443 టన్నులు కొనుగోలు చేసినట్టు శ్రీ వేణుగోపాల్ చెప్పారు, ఈ పథకం క్రింద 116 కొనుగోలు కేంద్రాలను తెరవడం జరిగిందని, దీనివల్ల సత్ఫలితాలు చేకూరాయని ఆయన తెలియజేశారు.

క్వింటాల్ ధాన్యం కంట్రోల్ ధర 74 కాగా అది 60 రూపాయలకు పడిపోయిందని, అయితే, ఇప్పుడు కొనుగోలు కేంద్రాలు తెరవడంవల్ల ధాన్యం ధర కంట్రోల్ ధరకంటె పెరిగిందని శ్రీ వేణుగోపాల్ వివరించారు.

"మంగళగిరి వద్ద టైర్లు, ట్యూబుల ఫ్యాక్టరీ నెలకొల్పడం తథ్యం"

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ తరలింపు జరగదని కూడా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15 — మంగళగిరివద్ద టైర్, ట్యూబుల ఫ్యాక్టరీ త్వరలోనే నెలకొల్పడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు పునరుద్ఘాటించారు.

ఆయన నేడిక్కడ పత్రికల వారితో మాటాడుతూ మంగళగిరివద్ద టైర్, ట్యూబుల ఫ్యాక్టరీ నిర్మాణం జరగదని పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ, దేశంలో ఇటువంటి ఫ్యాక్టరీలలో ఇదే మొదటిది కాగలదని స్పష్టం చేశారు.

ఈ ఫ్యాక్టరీకి అవసరమైన విదేశ మారకద్రవ్యం విడుదల చేయడానికి రిజర్వుబ్యాంకి అంగీకరించినదని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల రూపాయలు కూడా జమకట్టిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని గురించి ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్నారని, ఈ విషయంలో ఎట్టి భయాందోళనలకు తావు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

దీని నిర్మాణానికి రెండువందల కోట్ల రూపాయ

1975 డిసెంబరు 16 మంగళవారం	1975 డిసెంబరు 17 బుధవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర శు॥ త్రయోదశి: రా॥ 7-48 కృత్తిక: రా॥ 2-26 వర్జ్యం: మ॥ 1-39 నుంచి 3-21 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర శు॥ చతుర్దశి: రా॥ 8-14 రోహిణి: రా॥ 3-22 వర్జ్యం: రా॥ 7-02 నుంచి 8-42 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

అనుచితమైన జోక్యం

ఒక వైపున ప్రపంచ శాంతికి, సామరస్యానికి ప్రయత్నిస్తున్నామని చెప్పడం, మరొక వైపున ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించడం - ఇది అగ్రరాజ్యాలకు పరిపాటి అయింది. ప్రపంచంలో ఎక్కడో ఒకచోట, ఏదో రూపంలో అగ్రరాజ్యాలు చిన్న దేశాలను అడ్డుపెట్టుకుని పరస్పరం సంఘర్షిస్తూనే వున్నాయి. మొదట వియత్నాం, తర్వాత పశ్చిమాసియా, ఇప్పుడు అంగోలా — ఈ విధంగా వాటి సంఘర్షణ, జోక్యం కొనసాగుతున్నాయి.

ఆయిదు వందల ఏళ్ళపాటు పారతంత్ర్యాన్ని అనుభవించి అంగోలా పేరుకు స్వతంత్ర దేశమైందిగాని, స్వాతంత్ర్య ఫలితాలను అనుభవించడానికి మాత్రం అది ఇంకా నోచుకోలేదు. క్రిందటి నెలలో పోర్చుగీసువారు నిష్క్రమించగానే, రెండు పొటి ప్రభుత్వాలు అంగోలాలో ఏర్పడ్డాయి. వీటిలో ఒకటి రాజధాని లువాండాలో ఎం.పి.ఎల్.ఎ. ఆధ్వర్యాన ఏర్పడిన పీపుల్స్ రిపబ్లిక్, రెండవది హ్వాంబోపట్టణం రాజధానిగా ఎఫ్. ఎన్. ఎల్. ఎ., యూనిటా పార్టీల సంయుక్తాధ్వర్యాన ఏర్పడిన డెమొక్రాటిక్ పీపుల్స్ రిపబ్లిక్. ఇప్పుడు వీటిమధ్య హోరాహోరిగా అంతర్యుద్ధం సాగుతున్నది.

న్యాయంగా, ఇది అంగోలా ప్రజలు తమలో తాము తేల్చుకోవలసిన సమస్య. కాని, ఇందుకు అవకాశ మివ్వకుండా అన్య దేశాలు, ముఖ్యంగా చుట్టుప్రక్కల దేశాలు, వాటిని అడ్డుపెట్టుకుని అమెరికా, రష్యాలు అంగోలా అంతర్యుద్ధంలో జోక్యం చేసుకుంటున్నాయి

రష్యా పెద్ద ఎత్తున లువాండాలోని ఎం. పి. ఎల్. ఎ. ప్రభుత్వానికి రాకెట్లు, టాంకులతోసహా ఆధునిక ఆయుధాలను సరఫరా చేసింది. ఇంతేకాక, అంగోలాలో రెండు వందలమంది రష్యన్ సలహాదారులు, అయిదు వేల మంది క్యూబన్ సైనికులు ఎం. పి. ఎల్. ఎ. ప్రభుత్వానికి సహాయపడుతున్నారట.

దీనికి ప్రతిగా అటు ఎఫ్.ఎన్.ఎల్.ఎ., యూనిటాల మిశ్రమ ప్రభుత్వానికి జైరీ, దక్షిణాఫ్రికా సహాయపడుతున్నాయి. ఈ రెండు దేశాలు చెరి వెయ్యిమంది సైనికులను అంగోలాలోనికి పంపించినవట. రష్యా, క్యూబాల జోక్యాన్ని ఒక ప్రక్క నిరసిస్తూనే, అమెరికా తాను కూడా అంగోలాలోని ప్రత్యర్థి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున సహాయం చేస్తున్నట్టు అమెరికన్ వర్గాలద్వారానే వెల్లడి అయింది. సి ఐ ఎ. ద్వారా ఇప్పటికి అయిదు కోట్ల డాలర్ల మేరకు ఆయుధాలను అమెరికా అంగోలాలోనికి పంపించినదట. మరొక వైపున చైనా కూడా అంగోలా రష్యన్ ప్రభావ పరిధిలోనికి పోకుండా నిరోధించడానికి ఎఫ్.ఎన్.ఎల్.ఎ., యూనిటాల మిశ్రమ ప్రభుత్వానికి ఆయుధ సహాయాన్ని అందజేస్తున్నది.

ఈ విధంగా అంగోలా పరోక్షంగా అగ్ర రాజ్యాల సంఘర్షణకు రంగస్థలంగా ఉపయోగపడుతున్నది. అపారమైన పెట్రోలియం నిల్వలు, ఖనిజసంపద కలిగిన అంగోలా ఆఫ్రికాలో అతి భాగ్యవంతమైన దేశం కాగల స్థితిలో వున్నది. అందువల్ల అగ్రరాజ్యాల కళ్లు దానిపైన పడడంలో ఆశ్చర్యం లేదు. కాని, తమ జోక్యంతో అవి ఆ దేశాన్ని అధోగతికి తీసుకుపోవడం మాత్రం గర్హించదగిన విషయం. అంగోలా రష్యా పలుకుబడిక్రిందికి పోకుండా చేయడానికి అమెరికా యత్నిస్తుండగా, అమెరికన్ పరిధిలోనికి పోకుండా చేయడానికి రష్యా యత్నిస్తున్నది. ఇందువల్ల ఇప్పటి అంతర్యుద్ధం నిరవధికంగా కొనసాగుతూనే పోగల ప్రమాదం వున్నది. చివరికి అంగోలా రెండు స్వతంత్ర రాజ్యాలుగా చీలిపోయినా ఆశ్చర్యం లేదు ఈ దుష్పరిణామాలను నివారించడానికి అగ్రరాజ్యాలు తమ జోక్యాన్ని విరమించడం తప్ప మార్గాంతరం లేదు.

సంగ్రహ వార్తలు

దక్షిణ మొలుక్కా సమస్యపై

జాన్ మనుసామా వివరణ

ఆమ్స్టర్డామ్, డిసెంబరు 15—దక్షిణ మొలుక్కా సమస్యను పరిశీలించడానికి డచ్ ప్రభుత్వం అంగీకరించకపోతే మరిన్ని ఉగ్రవాద చర్యలు జరిపే అవకాశం లేకపోలేదని హాలెండ్‌లోని దక్షిణ మొలుక్కా నాయకులు స్పష్టంచేశారు.

దక్షిణ మొలుక్కా నాయకుడు జాన్ మనుసామా డచ్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ, ఇకనుంచి తమ మాటకు ఎక్కువ విలువ స్థానంలోనివ్వాలి. మొలుక్కా సమస్యపై చర్చలలో జాన్ మనుసామా ప్రధానమైన వ్యక్తి

ఈ చర్చలవల్ల ఆదుగుడు ఉగ్రవాదులు లొంగిపోయారు, 24 మంది విశ్వంధితులను విడుదల చేశారు.

రెండు రైళ్ళు ఢీ కొనగా పది మంది దుర్మరణం

లిస్బన్, డిసెంబరు 15 — ఉత్తర పోర్చుగల్‌లో ఫ్రాన్సిస్కో అగ్రెడెన్ వద్ద నిన్న రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఢీకొనగా పదిమంది మరణించినట్లు, మరి పలువురు గాయపడినట్లు అధికార వర్గాలవారు తెలియజేశారు.

క్యూబా కమ్యూనిస్టు పార్టీ మహాసభ

హవానా, డిసెంబరు 15— వచ్చే బుధవారంనాడు ఇక్కడి ప్రారంభంకానున్న క్యూబాకమ్యూనిస్టుపార్టీ ప్రథమమహాసభకు సోవియట్ యూనియన్, చిలీ కోస్టారికాల కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు హాజరౌతారని తెలియవచ్చింది.

అమెరికాపై ప్రావ్దా విమర్శ

మాస్కో, డిసెంబరు 15— అణ్వస్త్రాల పరిమితిపై కొత్త ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా పెక్కు సమస్యలను సృష్టిస్తున్నదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా విశదంగా నిందించింది

బీరూట్‌లో పోరాటం

బీరూట్, డిసెంబరు 15— లెబనాన్‌లో ఎనిమిది నెలలుగా జరుగుతున్న అంతర్యుద్ధానికి వ్యస్తి చెప్పడానికి పరిస్థితి తగ్గ ప్రయత్నాలు జరుపుతున్నట్టు ఒక వైపున వార్త వస్తుండగా నిన్న ముస్లింల ఆక్రమణలో వున్న యాదుల క్వార్టర్లపై క్రైస్తవులు దాడి చేసినట్టు ప్రభుత్వ వర్గాలవారు వెల్లడించారు.

మాజీ సైనికుల కుటుంబ సభ్యుల సంక్షేమంలో బ్యాంకి

న్యూఢిల్లీ, డిసెంబరు 15— మాజీ సైనికులు, చనిపోయిన సైనికుల కుటుంబాల సభ్యులు నిర్వహించే మొట్టమొదటి బ్యాంకి నిన్నటి నుంచి ఇక్కడి పని చేయడం ప్రారంభించింది

దేశంలో మొట్టమొదటిసారిగా నెలకొల్పిన ఈ బ్యాంకికి ఇటీవల విరుదులైన ఎమర్జన్సీ కమిషన్ ఆఫీసరు ఇరువురు, చనిపోయిన సైనికుల భార్యలు ముగ్గురు ఈబ్యాంకికి పనిచేస్తున్నారు. ఇది ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకి శాఖ.

తూర్పు గోదావరిజిల్లాలో రాబీపంట కార్యక్రమం

తూర్పు గోదావరి జిల్లాలో వచ్చే రాబీ సీజన్‌లో ముఖ్యమైన పంటల ఉత్పత్తిని పెంచడానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత రాబీ అధికోత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించారు

వరి, మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, సన్‌ఫ్లవర్ మొదలైనవి ఈ పంటలలో ముఖ్యమైనవి.

ముఖ్యమైన పంటల ఉత్పత్తికి అధిక దిగుబడి వంగడాలను వాడాలని నిర్ణయించారు. ముఖ్యంగా వరి పైరుకు, ప్రతి రకపు ఎంటకు అనువైన అభివృద్ధిచేసిన మేనేజ్‌మెంటు ప్రాక్టీస్ ద్వారా అధికోత్పత్తి సాధించాలనేది ఆశయం.

అధిక దిగుబడి వరి వంగడాలు "ఎర్లీ ప్లాంటింగ్"చేసి సెంట్రల్ డెల్టాలోని సమితులలో నూరుశాతం. ఈస్ట్రన్ డెల్టాలో 75 శాతం వరిచేయాలనేది లక్ష్యం.

1975-76 రాబీ పంటకు ఈ క్రింది విధి విధానాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.

1. గోదావరి డెల్టాలో అధనపు ప్రాంతాలకు రెండవ పంటకు నీటిపారుదల సౌకర్యం కలిగించడం.

2. వరి పంటకు నూటికి నూరుపాళ్ళు అధిక దిగుబడి వరి వంగడాలు ఉపయోగించడం.

3. 1975 డిసెంబర్ మాసాంతానికి సెంట్రల్ డెల్టాలో నూటికి నూరు శాతం, ఈస్ట్రన్ డెల్టాలో 75 శాతం "ఎర్లీ పాంటింగ్" (తొందరగా నాటడం) క్రింద తీసుకు రావడం.

4. "మెట్ట పైరుకు అధిక దిగుబడి వంగడాలను, "మేనేజ్‌మెంటు ప్రాక్టీసెస్" పద్ధతి (నిర్వహణ పద్ధతి) అవలంబించడం.

5. రెండవ పంట తర్వాత అధిక దిగుబడి పప్పు ధాన్యాలను వండించడం.

6. మంచి భూసారం కలిగిన ప్రాంతాలను కనుగొని అక్కడ "విస్తరణ కార్యక్రమం" అమలు జరపడం.

7. తక్కువ సారంగల భూములను కనుగొని వాటిని మామూలు పంట పండే స్థాయికి తీసుకు రావడం.

8. విత్తనాలు, ఎరువులు, పస్యరక్షణ మందులు సకాలంలో సరఫరా సౌకర్యం అందజేయడం.

9. ఇందునిమిత్తమై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం.

10. తగిన ప్రచారం జరపడంద్వారా ఎక్కువ ప్రాంతాన్ని రెండవ పంటక్రిందికి తీసుకు రావడం.

నీటి పారుదల వివరాలు

రెండవ పంటకు ఎర్మనెంటు, రొటేషనల్ జోన్లుక్రింద సెంట్రల్ డెల్టాలో 85 444 ఎకరాలు, ఈస్ట్రన్ డెల్టాలో 78 087 ఎకరాలు మొత్తం 1 64 481 ఎకరాలు సాగుచేస్తారు. అవసరపు మ్రాత్రంగా 87,400 ఎకరాలకు నీటి సౌకర్యం అందిస్తారు. ఇదికాక 39,769 ఎకరాలు చిన్నతరహా నీటిపారుదలు, పిల్లర్ పాయింట్లు, లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యాల క్రింద సాగుచేస్తారు. ఈ విధంగా తూర్పుగోదావరి జిల్లాలో 3 లక్షల ఎకరాలకు కొంచెం ఎక్కువగా రెండవ పంట పండుకుంటుంది అంచనా.

జిల్లా మొత్తంలో వరి విత్తనాలు 007 మెట్రిక్ టన్నులు స్థానికులకు వ్యవసాయ గిడ్డంగులు (అగ్రికల్చర్ డిపోలు) ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించగా అందులో 137 మెట్రిక్ టన్నుల విత్తనాలు అప్పుడే సరఫరా అయినవి

వెయ్యి ఎకరాలకు సంపదే నాలుగు మెట్రిక్ టన్నుల అధిక దిగుబడి సంకర జొన్న విత్తనాలు రాబీ సీజన్‌లో సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

1975 ఎకరాలలో 8.250 మెట్రిక్ టన్నుల (8 మెట్రిక్ టన్నుల 250 కి. జి లు) మొక్కజొన్న విత్తనాలు సరఫరా, పేటెంటెడ్ 3.750 ఎకరాలలో ఎండింపడానికి, నువ్వులు అయిదువేల ఎకరాలు, ఆముదాలు 125 ఎకరాలలో పండించడం లక్ష్యంగా నిర్ణయించారు.

ఈ సంవత్సరం 1975-76 సంవత్సరం రాబీ పంటకాలంలో కడచిన రాబీపంటలో కంటె ఎక్కువ విస్తీర్ణంలో అనగా మధ్యడెల్టా (సెంట్రల్ డెల్టా)లో నూరుశాతం, తూర్పుడెల్టా (ఈస్ట్రన్ డెల్టా)లో 70 శాతం ఎర్లీ దాన్యా నాట్లు పెంచి మొత్తం విస్తీర్ణంలో పరివంగడాలను వేయించి అధికంగా వెనుకబడి వున్న సన్నకారు రైతులకవసరమగు ప్రోత్సాహం నిచ్చి అధిక దాలుబడి సాధించడానికి ఉద్దేశించారు.

ఇందు నిమిత్తం ఆర్. పి. 9-4. ఆర్. పి. డబ్ల్యూ 6-17. ఆర్. పి. 4-14 సోనా. ఇయు. సి 3626 వరి రకాలను సిఫార్సు చేశారు.

ఆలస్యంగా నాట్లు వేసే ప్రాంతాలలో రత్న, ఐ. ఇ. టి. 1532, 1444 849, తెల్లహంస వరి రకాలు.

గొట్టపు బావులు, చిన్న నీటి పనరులక్రింద సేద్యానికి ఆయు, ఐ. ఇ. టి 1444, రత్న, ఐ. ఇ. టి 849 మరియు తెల్లహంస వరిరకాలను సిఫార్సు చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో సాధారణంగా వరి-ఆవరాలు-వరి పంటలు క్రమంలో వేయడంవల్ల వరికోత ఆలస్యంగా రావడంచేత సుంకుసీర్వతి. ఎలా సంవర్కం చెందే పరిస్థితిలో నీటిసద్వినియోగపర్తి ఎంత దిగుబడి తగ్గుతున్నది. ఇది గమనించిన జిల్లా వ్యవసాయశాఖాధికారులు వరి-ఆవరాలు-వరి క్రమానికి బదులు వరి-వరి-ఆవరాలు పేసే తక్కువ కాలపు రకాలైన టి-9 మినుములు, లేదా హెచ్. బి. 45 "మూంగ్", పూసా వైశాఖి "మూంగ్" మొదలైన పెసర రకాలు, డెల్టా ప్రాంతంలో సేద్యం చేయుటకు రైతులకు చాలా ఉపయోగకరంగా వుంటుందని ప్రవేశపెట్టారు.

గత సంవత్సరం దాన్యాలలో ఎకరానికి దిగుబడి 1228 కె. జి. లు. ఇది అంతకుముందు సంవత్సరంకన్న 108 కె.జి.లు ఎక్కువ.

గత దాన్యాలలో వరి ఉత్పత్తి మొత్తం 3 24 405 ఎకరాలలో 4 08,268 టన్నులు. ఈ సంవత్సరం దాన్యాలనుంచికూడా ఎకరా దిగుబడులు 1550 కె జి లకు పెరగగలదని అంచనావేసి మొత్తం 4.87.500 టన్నులు దిగుబడి సాధించవచ్చని అంచనా వేయబడుతున్నది.

రాబీ సీజన్‌లో పనిచేసే వ్యవసాయశాఖకు సంబంధించిన ఉద్యోగులు, అధికారుల సమావేశాన్ని ఇటీవల జిల్లా కలెక్టర్ శ్రీ వి. గోవిందరాజన్‌లో ప్రారంభిస్తూ ఖరీఫ్ సీజన్‌కన్న రాబీసీజన్ ఎక్కువ లక్ష్యాలు సాధించాలని కోరారు.

రాబీ కార్యక్రమాన్ని రూపొందించడంలో మొన్నటి వరకు ఇక్కడ డిప్యూటీ డైరెక్టరుగా వున్న శ్రీ ఎస్. వి. సత్యనారాయణ ప్రశంసనీయమైన పాత్ర తీసుకున్నారు. కొత్తగా వచ్చిన డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. గోపాలకృష్ణ కార్యక్రమాన్ని పర్యవేక్షణంగా సాగించగలరని ఆశించడమైనది.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, కాకినాడ

పాడి పంటలు

అమెరికాలో కంటె హెచ్చుగా ఇండియాలో వైద్యవృత్తిని స్వీకరిస్తున్న మహిళలు

మద్రాసు, డిసెంబరు 15—ప్రతి ఏటా అమెరికాలోకన్నా ఇండియాలో ఎక్కువ మంది మహిళలు వైద్యవృత్తి భద్రులు అవుతున్నారు.

మొత్తం డాక్టర్లలో శాతాన్ని బట్టి చూసినా అమెరికాలో కన్నా ఇండియాలో మహిళా వైద్యులు ఎక్కువే

ఉదాహరణకు 1970లో ఇండియాలో మొత్తం 10,407 మంది వైద్య వృత్తిభద్రులు కాగా, వారిలో మహిళలు 21 శాతం వున్నారు. అదే సంవత్సరం అమెరికాలో మొత్తం 8367 మంది డాక్టర్లు కాగా, వారిలో కేవలం 700 మందే, అంటె 8.4 శాతం మాత్రమే మహిళలు.

ఈ శాతం 1971లో ఇండియాలో 26.98 పెరుగగా, అమెరికాలో 9.2 మాత్రమే పెరిగింది 1972లో మహిళా డాక్టర్ల సంఖ్య తగ్గింది ఆ ఏడు ఇండియాలో 21 శాతం మంది మహిళా వైద్యులుండగా, అమెరికాలో 9 శాతం మంది వున్నారు.

వైద్య కళాశాలలో మొత్తం అడ్మిషన్లు, అందులో మహిళల విస్తృతి విషయంలో కూడా ఇండియా, అమెరికా కన్నా అధికస్థితిలో వుంది.

1970లో అమెరికాలో 10401 మంది వైద్య విద్యార్థులు చేరగా, అందులో 9.2 శాతం మంది మాత్రమే మహిళలు. అదేసంవత్సరం ఇండియాలో 12023 మంది చేరగా వారిలో 2730 మంది అనగా 22 శాతం మంది మహిళలు

ఈ వివరాలను మద్రాసు మెడికల్ కాలేజీలోని న్యూస్ లెటర్ బ్రోషేసరు డాక్టరు టి. ఎస్. కనక, ఇక్కడ జరుగుతున్న మహిళా వైద్యుల సదస్సులో సమర్పించిన ఎత్తులో తెలిపారు

మహిళా వైద్యుల ఇబ్బందులు

వివాహాలు, నిరంతరమైన ఒత్తిళ్ళకు గురికావడం, అందోళన, క్రమశిక్షణలేని పిల్లలు—ఈనాటి సాంఘిక వ్యవస్థలో మహిళా వైద్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.

పదస్సులో డాక్టరు శ్రీమతి హెచ్. ఎం. శర్మ, వివాహితులైన మహిళా వైద్యుల సాంఘికజీవితాన్ని వివరించే సుదీర్ఘ పత్రాన్ని సమర్పించారు.

వివాహమైన వైద్యురాలి అటవృతికి, ఇటు ఇంటికికూడా ధార్మత నిర్వహించవలసి రావడం ప్రాథమిక సమస్యలని శ్రీమతి శర్మ అన్నారు మహిళా వైద్యులు వృత్తి సంబంధమైన నైపుణ్యాన్ని పెంచగు పరచుకునేందుకు, నూతన ఓషధులు తెలుసుకునేందుకు సమయం చెచ్చించకుండా, ఇంటిపనులు, బాధ్యతలలో వారిని నిర్బంధించడం విచారకరమని అన్నారు.

భర్త ఈర్ష్య, కుటుంబంవల్ల ఏర్పడే ఉద్రిక్తత, ఒత్తిడులు వివాహమైన మహిళా డాక్టరును లొంగిపోయిన, కేవలం వృత్తిసంబంధమైన వ్యక్తిగా చేస్తున్నాయని ఆమె అన్నారు.

ఈ పరిస్థితులకు పెళ్ళు పండ్రాలలో పిలలు బలైపోతున్నారు. అత్యాదుత, దాస్యత, శ్రద్ధ కొరవడి నిర్లక్ష్యం ఏర్పడడంతో వారు చేరకూడని మార్గాలపోతున్నారని. పందులు, ఆల్కహాల్‌కు అలవాటు పడుతున్నారని శ్రీమతి శర్మ పేర్కొన్నారు.

పదస్సుకు మహారాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీమతి ప్రతిభ పాటిల్ ప్రారంభోత్సవం చేస్తూ, మహిళా వైద్యులు ప్రజాసేవ చేసేందుకై గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాలని కోరారు.

తమిళనాడు ఆరోగ్యమంత్రి శ్రీ కె. అంబజగన్ ప్రసంగిస్తూ, అనాథ పెద్దలుపల నిరోధంకోసం మహిళల వివాహపరిమితిని 22 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదనను పరిశీలించాలన్నారు.

39 లక్షల వ్యయంతో పారిశ్రామిక కార్మికులకు 304 గృహాలు: సనత్‌నగర్‌లో నిర్మించాలని ప్రభుత్వ యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15—సనత్‌నగర్‌లో కార్మికుల సౌకర్యార్థం 39 లక్షల రూపాయల ఖర్చుతో 304 క్వార్టర్లు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది మొదటి దశలో 40 క్వార్టర్లు వుండేబదు బ్లాక్‌ల నిర్మాణాన్ని ఈ ఏడాది చేపట్టారు.

అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఒక ఇంటర్వ్యూలో ఈ విషయం తెలియజేశారు.

పారిశ్రామిక కార్మికులకు గృహ నిర్మాణ పథకాలను అమలుపరచే నిమిత్తం ప్రభుత్వం బదవ ప్రణాళికలో కోటి రూపాయలు కేటాయించినట్టు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా 1300 కార్టర్ల నిర్మాణానికి పథకాలు రూపొందించారు

తక్కువ అద్దెలో వారికి నివాసాలకు సమీపంలో పారిశ్రామిక కార్మికులకు గృహ వసతుపాయాలు కలుగజేయాలన్న దృష్టితో కేంద్ర ప్రభుత్వం పబ్రిడిపై వారిశ్రామిక గృహ నిర్మాణ పథకాన్ని రూపొందించినట్లు ఆయన వెల్లడించారు

నగరంలోని సనత్‌నగర్, జమిన్ నగరులలోను, విశాఖపట్నంలోను పారిశ్రామిక కార్మికులకు క్వార్టర్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు ఆయన వివరించారు.

ప్రస్తుతం అమలు జరుపుతున్న పథకాలను కొనసాగించడంతోపాటు 1976-77 లో 10 లక్షల ఖర్చుతో విజయవాడ, గుంటూరు పట్టణాలలో క్వార్టర్ల నిర్మాణం చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వానికి వుందని కూడా ఆయన తెలిపారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 15— బంగ్లాదేశ్ ఆతిథ్య దినోత్సవం సందర్భంగా ప్రెసిడెంటు అబుసాదత్ మహమ్మద్ సయీదుకు భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ శుభాకాంక్ష సందేశం పంపారు.

మొసళ్ళకు 42 మంది ప్రయాణీకుల ఆహుతి

జకర్తా, డిసెంబరు 15 — సెంట్రల్ సెలెబెస్‌లోని ఒక నదిలో ప్రయాణం చేస్తున్న ఒక లాంచి మునిగిపోగా 42 మంది ప్రయాణీకులను నదిలో వున్న మొసళ్ళు తమ వేటాయని విన్న ఆంటారా వార్తా సంస్థ తెలియజేసింది.

మరిలి నదిలో పంద మంది ప్రయాణంచేస్తున్న లాంచి మునిగిపోగా ఈ దుర్ఘటన జరిగిందని వార్తా సంస్థ తెలిపింది. ఆ నదిలో మొసళ్ళు ఎక్కువ.

మిగిలా వివరాలు తెలియలేదు

నదులలోని జీవకోటిపై సమగ్రమైన అధ్యయనం

ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంగా అవసరమని డాక్టర్ కె. ఎల్. రావు సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 15— నదీజలాలను వినియోగపర్చుకోవడంలో నదులలో వాటిలోని జీవజాలానికి గల సంబంధాన్ని పరిగణనలలోకి తీసుకొనాలని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖ మాజీ మంత్రి డాక్టరు కె. ఎల్. రావు సూచిస్తున్నారు.

నిజానికి దాములు, విద్యుద్ధ్వాపక యంత్రాలు నదీప్రవాహంపై అడుపు పిశాలమైన భూభాగాలు నీటమునిగిపోవడం ప్రయోజనకరమేనని అయితే ఈ ప్రయోజనాలను సాధించడంలో మానవుడు చేసిన- ఇతర జలచరాలు వృక్ష సంపదమగల ప్రాముఖ్యాన్ని విస్మరిస్తున్నాడని అయన తన 'భారతదేశ జలవనరుల' పుస్తకంలో వ్రాశారు.

నదులు, తీరప్రదేశాలకు సంబంధించిన పథకాలను రూపొందించేటప్పుడు వృక్షాలు, జంతువులలాంటి ప్రయోజనకరమైన వాటికి హానికలుగని రీతిలో జాగ్రత్త పడవలసిన అవసరం కలదని డాక్టర్ రావు పేర్కొన్నారు.

వర్తమాన దేశాలలో నదీజల సంపదను పెంపొందింపజేయడానికి ఆటంకాలు లేకుండా జాగ్రత్తపడాలని. నదుల పరివాలను పరిరక్షించుకోవడం కూడా అవసరమని అయన వివరించారు.

జలం వినియోగ సమస్యతోబాటు కాలుష్యం, పరివరాలలో వచ్చేమార్పులను కూడా సమగ్రదృష్టితో చూడాలని డాక్టరు రావు సూచించారు.

నదీ జలాల వినియోగానికి సంబంధించిన నూతన విధానంలో నదులు లేవీస్తున్న జీవజాలానికి. నదులకుగల సంబంధాన్ని, జీవులను అధ్యయనం చేయవలసి వుంటుందని. అందువల్ల ఈ అంశాలను విస్మరించి నదులపై ఆనకట్టలనుకట్టిన్నంత ఇంజనీర్లు ప్లాను వేయడానికి వీలు లేదనికూడా డాక్టర్ రావు తన గ్రంథంలో పేర్కొన్నారు.

నదులకు నీటిలోని జీవ జాలానికి గల అవినాభావ సంబంధానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఇంజనీర్లు, భూగర్భ శాస్త్ర నిపుణులు, జీవశాస్త్రవేత్తలు ఇతర నిపుణుల మధ్య పన్ని హిత సహకారం అవసరమని అయన సూచించారు.

నేడే పారిస్‌లో 27 దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం

పారిస్, డిసెంబరు 15—నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన అంశాలపై రేపు ఇక్కడి ప్రారంభం కానున్న 27 పారిశ్రామిక, వర్ధమాన, పెట్రోలియం దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం చర్చలు జరుపుతుంది.

ప్రపంచ ఆర్థిక సమస్యలకు పరిష్కారం కనుగొనే నిమిత్తం ఏర్పాటు చేయనున్న నాలుగు నిపుణుల సంఘాలకు మార్గదర్శక సూత్రాలను ఇవ్వడం ఈ సమావేశం ప్రధానలక్ష్యం. ప్రపంచ వాణిజ్య వ్యవస్థను మార్చడం కూడా ఈ సమావేశం లక్ష్యం.

పదమ్సుకు కెనడా, వెనిజులాలు అధ్యక్షత వహిస్తాయి.

ఇందన విధానానికి సంబంధించి ఇతర సభ్య దేశాలతో బ్రిటన్ ఎంతవరకు అంగీకరిస్తుందనేది సమావేశం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్య.

సమావేశానికి ఫ్రాన్స్ ప్రెసిడెంట్ వాలెరీ గిస్కార్డ్ డిస్టాంగ్ ప్రారంభోత్సవం చేస్తాడు.

సమావేశంలో భారత ప్రతినిధివర్గానికి శ్రీ వై. బి. చవాన్ నాయకత్వం వహిస్తున్నారు.

జనవాక్యం

స్వాతంత్ర్య సమర యోధులలో తగాదాలు

ఇటీవల విజయవాడలో జరిగిన ఒక ఇష్టాగోష్ఠి సమావేశానికి జిల్లా స్వాతంత్ర్య సమరయోధులలో బాధ్యతగల ప్రముఖులు ఎక్కువమంది హాజరు కాలేదు. హాజరయిన మిత్రులందరు దావా తగాదాలలో జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం నడుస్తున్నందుకు తమ ఏవారాన్ని వెలిబుచ్చారు. ఇప్పుడున్న దావాలను ఎతివేయాలని స్వాతంత్ర్య సమర యోధులందరు సమరస భావంతో వ్యవహరించడానికి తగు సన్నాహం చేసి ప్రయత్నించవలసి మిత్రులందరు నన్ను కోరారు.

బాధ్యతగల స్వాతంత్ర్య సమరయోధులందరితోను సంప్రతించి అందరి సమరస భావాన్ని గ్రహించి జిల్లాలోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల ఇష్టాగోష్ఠి సమావేశాన్ని 20 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ "ఆంధ్ర రత్న" భవనంలో ఏర్పాటుచేశాను. మిత్రులందరు తప్పక వచ్చి సహృద్భావంతో చర్చలు జరిపి అందరికి సంతృప్తి కలిగే టట్టు నిర్ణయాలనుచేసి పథకం అయ్యేటట్టు చేయవలసిందిగా కోరుతున్నాను.

వల్లభనేని రామప్రభాకరం,
సమావేశకర్త, అమీగొల్వేవల్లి, కృష్ణాజిల్లా

సంతిగామలో లైబ్రరికి భవనం

అభివృద్ధిచెందుతున్న తాలూకా కేంద్రాలలో సంతిగామ ఒకటి. దాదాపు 25 వేల జనాభా వున్నారు. ఇక్కడి జిల్లా గ్రంథాలయసంస్థ బ్రాంచి లైబ్రరీ అద్దెభవనంలో వున్నది

తాలూకా ఆఫీసుకు ఎదురుగా తుమ్మలపల్లి తిరుపతమ్మ పథకమందిరం వున్నది అభివృద్ధిచెందినవాలుగై దేంద్రుగా మూతపడి వున్నది. అది అటవీ పాలన లేక ఖాళీగా పడివున్నది.

జిల్లాకలెక్టరు సహాయంతో గ్రంథాలయ సంస్థవారు ఈ పథక మందిరాన్ని స్వాధీనంచేసికొని శాఖా గ్రంథాలయాన్ని అందులోకి మార్పించే ఏర్పాట్లు చేయవలసినదిగా కోరుతున్నాను.

పేర్ ఖాసిం,
సందిగామ, కృష్ణాజిల్లా

కైకలూరు తాలూకాలో రోడ్ల అధ్వాన్న స్థితి

కృష్ణాజిల్లా కైకలూరులో రోడ్లు చెడిపోయి ప్రయాణాలకు ప్రమాదస్థితిలో వున్నాయి. ముఖ్యంగా కైకలూరు నుంచి కలిదిండి కైకలూరు నుంచి కోడుకొల్లు, సింగరాయిపాలెం నుంచి కోడుకొల్లు, దేవపూడి నుంచి కోడుకొల్లు రోడ్లు బాగా దెబ్బతినిపోయాయి, బస్సులు అతి ప్రమాదకర పరిస్థితులలో తిరుగుతున్నాయి.

వేరే మార్గంలేని ఈ రూట్లలో వెంటనే రోడ్లను బాగుచేసి బస్సులు ఆగకుండా చూడవలసిన బాధ్యత సమితి పరిషత్తు ఎధ్యక్షుల మీద వున్నదని, వెంటనే తగు చర్యలను తీసికోవలెనని కోరుతున్నాను.

ఒక ప్రయాణికుడు, గుడివాడ

చిత్రసీమ

చలనచిత్ర చరిత్రలో అపూర్వం!

ఒక వ్యక్తి తనకోసం, తన కుటుంబంకోసం కష్టపడతాడు. సంపాదిస్తాడు. అది సహజం. అందులో సినిమా పరిశ్రమలో డబ్బు సంపాదించడానికి స్వయం కృషితో పాటు అదృష్టం కూడా తోడు కావాలి లక్షలకు లక్షలు పెట్టి పైసల రూపంలో నష్టాలు చేసుకోవడమే సినిమా నిర్మాత పని.



శ్రీ వి.బి. రాజేంద్రప్రసాద్

అటువంటి క్లిష్టతరమైన సినీ పరిశ్రమలో ఇవాళ జగపతి సంస్థ అధినేత శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ చేస్తున్న పని మన చలనచిత్ర చరిత్రలోనే అపూర్వమైన విషయం: ఎన్నో సంవత్సరాలుగా తన సంస్థనే నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న ప్రొడక్షన్ మేనేజరు, కారు డ్ర

రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ పునరుజ్జీవనానికి శ్రీ వీరమాచనేని కృషి: ముఖ్యమంత్రి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 14—ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గత రెండు సంవత్సరాలుగా సుస్థిరంగా వుందని, శాంతియుతంగా వున్నదని కేంద్ర ప్రభుత్వం, అధిష్ఠానవర్గం సంతృప్తి వ్యక్తంచేస్తున్నట్లు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు వెల్లడి చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ షష్టిపూర్తి ఉత్సవ సందర్భంగా శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ అంటే కేంద్రానికి గౌరవం వున్నదని, ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, హైదరాబాద్‌కు వచ్చిన ప్పుడు ఇచ్చిన ఘన సన్మానం ఏ రాష్ట్రంలోను జరుగలేదని, ఆ ఘనత ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు లభించిందని అన్నారు.

ఇటీవలి కాలంలో రాష్ట్ర రాజకీయాలపై వినవస్తున్న వ్యాఖ్యలను శ్రీ రఘురామయ్య ఏకోషంగా ప్రస్తావిస్తూ, "హైదరాబాద్‌లో ఏ పనిలేనివారు కొందరు కలిసి పుకార్లు పుట్టిస్తున్నారు. 'వెంగళరావు నాయకత్వం ఇంకో ఎంత? రెండు నెలలేగా' అని అంటున్నారు. అలాంటి ప్రమాదమేమి లేదని నేను చెప్పగలను. మనం బొమ్మన్నా పోరు. వీరి పట్ల కేంద్రానికి చాలా గౌరవం వుంది" అని స్పష్టం జేశారు.

శ్రీ వెంకట నారాయణ రాజకీయ జీవితాన్ని శ్రీ రఘురామయ్య ప్రస్తుతిస్తూ అభినందించారు.

ఈ ఉత్సవం స్థానిక గాంధి జ్ఞాన మందిరంలో జరిగింది.

శ్రీ రఘురామయ్య ఈ సందర్భంలో విశేష సంచికను (సూవనీర్) ఆవిష్కరించారు.

శ్రీ వెంగళరావు ప్రసంగం

సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ, రెండు సంవత్సరాల క్రితం, రాష్ట్రంలో అల్లకల్లోలంగా వుండిన, స్తంభించిపోయిన కాంగ్రెసు పార్టీ శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షతన ఇప్పుడు గ్రామస్థాయివరకు పునఃప్రతిష్ఠ పొందింది. ప్రభుత్వ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు కాంగ్రెసు కార్యదర్శులు దీక్షతో నిర్వహిస్తున్నారని అభినందించారు.

శ్రీ వెంకట నారాయణకు సన్మానం జరగడం, రాష్ట్ర స్వాతంత్ర్య యోధులకు సన్మానం జరగడమేనని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పొట్టి శ్రీరాములు ఆత్మబలి దానం చేసిన సందర్భంగా, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, అద్దరు, శాలువా శ్రీ వీరమాచనేనిని సత్కరించారు. చేనేత శాఖమంత్రి శ్రీ కె. వి. కేశవులు సన్మాన పత్రం సమర్పించారు. మంత్రి శ్రీ జె. చొక్కారావు మూడిడుగుల ఎత్తు కృష్ణ విగ్రహాన్ని సన్మాన సంఘం తరపున బహూకరించారు.

యువజన కాంగ్రెసు కమిటీ తరపున అధ్యక్షుడు శ్రీ రాజేంద్రప్రసాద్, గత గీతా మహిళా సమాజం తరపున శ్రీమతి లక్ష్మీరెడ్డి సన్మానపత్రం సమర్పించారు.

తమకు జరిగిన సన్మానానికి, శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ సముచిత రీతిన కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెసు, అధ్యక్ష స్థానాన్ని 'పదవి' అనడం సముచితం కాదని, క్రీడల జట్టుకు నాయకుడు వంటి పాత్ర మాత్రమేనని అన్నారు. అయితే, తనకు పదవులు వచ్చినా, రాకున్నా, ఇతర రాష్ట్రాలలో మాదిరిగా తగవులువడి, చిక్కులు మాత్రం సృష్టించవని, అన్నారు.

మన రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ సుస్థిరంగా వుందని ఆయన అన్నారు.

ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి తొలుత స్వాగతం చెప్పగా, ఉపాధ్యక్షుడు శ్రీ కొత్తూరు నీలయ్య గుప్త కృతజ్ఞతాభి వందనంతో సభ ముగిసింది.

తూర్పు గోదావరి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె సత్యనారాయణరావు పరిషత్ సమావేశంలో రాష్ట్ర గవర్నరు శ్రీ ఎన్. ఓబులరెడ్డికి స్వాగతపత్రం సమర్పిస్తున్నప్పటి చిత్రం

మక్కాలో ఘోరమైన అగ్ని ప్రమాదం: 138 మంది మృతి

జిహ్దా, డిసెంబర్ 14—ముస్లిముల యాత్రా స్థలమైన మక్కాలో శుక్రవారం నాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో 138 మంది మరణించారు మరి 151 మంది గాయపడ్డారు.

ముస్లిములకు పరమ పవిత్రమైన పండుగ దినం సందర్భంగా దాదాపు 20 లక్షల మంది యాత్రికులు ఇక్కడికి వచ్చారు, వారి నివాసానికై అసంఖ్యాకంగా గుడారాలు వేశారు. దాదాపు 3 గంటలసేపు మంటలు చెలరేగినవి సౌదీ అరేబియా ప్రభుత్వం వివరాలు ప్రకటించలేదు.

పెట్రోల్ టాంకులో సంభవించిన పేలుడులు ఈ అగ్నిప్రమాదానికి కారణమని ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈద్-ఉల్-జుహా పండుగ సందర్భంగా మహమదీ ప్రవక్త జన్మస్థలమైన మక్కాకు ఈ యాత్రికులు వచ్చారు.

కొంతమంది యాత్రికులు మరణించినట్లు మాత్రం సౌదీ రేడియో ప్రకటించింది.

మక్కా నుంచి పర్షియన్ సింధుశాఖ తీరంలో వివిధ దేశాలకు తిరిగి వచ్చిన యాత్రికులు అగ్నిప్రమాదం విషయం ధ్రువపరిచారు. కాని మృతుల సంఖ్య ఎవరూ తెలుపలేదు.

ప్రభుత్వంలో వైశ్యులకు తగు ప్రాతినిధ్యం

మధిరలో శ్రీ రోశయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర, డిసెంబరు 15—ఖమ్మంజిల్లా మధిర తాలూకా ఆర్య వైశ్య మహాసభ సర్వసభ్య సమావేశంసభ ప్రెసిడెంటు శ్రీ గెల్లా కేశవరావు అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగినది. తాలూకా తరపున శ్రీ వై. విశ్వనాథంగుప్త, పట్టణం తరపున శ్రీ పుల్లిశెట్టి వెంకట పుడప్పోలు గుప్తల స్వాగతం పలికారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ ప్రెసిడెంటు, శాసన మండలి సభ్యులు శ్రీ కొణిజేటి రోశయ్యకు సన్మానంచేశారు.

శ్రీ రోశయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఆర్యవైశ్యులకు ప్రభుత్వంలో సరిఅయిన ప్రాతినిధ్యం లేదని తెలిపారు.

ప్రస్తుతం వైశ్యుల అజమాయిషీ కింద వున్న దేవాలయాలు, ట్రస్టులను అలాగే నడపవలెనని, ప్రభుత్వం అజమాయిషీని పెట్టవద్దని ఆయన చెప్పారు.

రాష్ట్రం మొత్తం మీద పది వేల మంది వైశ్య ప్రముఖులను శాశ్వత సభ్యులుగాచేర్చి అడబ్బులో పేదవ్యాపారస్తులకు అప్పులుగా ఇచ్చి చిన్న కుటీర పరిశ్రమలను ప్రోత్సహించగలమని శ్రీ రోశయ్య వివరించారు.

మధిర తాలూకా డివ్యూటీ కన్వీనరుగా శ్రీ పి. శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.

సభలో శ్రీయుతులు కె. సి. గుప్త, వేముల రామలింగం, వేముల గురవయ్య గుప్త తదితరులు ఉపన్యసించారు.

ఉద్యోగుల సంతృప్తి

మధిర, డిసెంబరు 15— ఇటీవల మధిర తాలూకా ఎన్. జి. ఓలు శ్రీ కె. పాండురంగాచారి అధ్యక్షతన సమావేశమై రాష్ట్రఉద్యోగులకు అదనపుకరవుభత్యాన్ని మంజూరు చేసినందుకు శ్రీ జలగం వెంగళరావుగారి ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. సెక్రటరీ శ్రీ నాగేశ్వరరావు, శ్రీ వి. విశ్వయ్య మాట్లాడారు.

యువకుల ఆదర్శం

మధిర, డిసెంబరు 15— ఖమ్మంజిల్లా మధిర తాలూకా మడుపల్లి గ్రామ యువకులు శ్రీ మర్రెల సత్యనారాయణ నాయకత్వాన ప్రాథమిక పాఠశాలకు అదనంగా వందమంది విద్యార్థులు చదువుకునేటి కిటీగా షెడ్డును నిర్మించారు.

ప్రాథమిక పాఠశాలకు వున్న అయిదు గదుల భవనం చాలనందున ఈ అదనపు షెడును నిర్మించడంలో చిత్తశుద్ధి చూపినది.

మధిర సమితి అధ్యక్షులు శ్రీ బసవరాజు మధుసూధనరావు దానికి ప్రారంభోత్సవం చేశారు. వి. డి. ఓ. శ్రీ ఆర్. ఎల్. కాంతారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. నారాయణరెడ్డి స్వాగతం పలికారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సిహెచ్. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ వై. శేషిరెడ్డి వందన సమర్పణం చేశారు.

వచ్చే ఏడాది రాష్ట్రంలో చలనచిత్రాల నిర్మాణం పెరుగుదల

ఫిలింఫాన్స్ అసోసియేషన్ బహుమతి ప్రదాన సభలో ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 14—వచ్చే ఏడాదికి రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ గణనీయమైన పురోగతి సాధించగలదని కనీసం 25 చిత్రాలైనా రాష్ట్రంలో నిర్మాణం కాగలవన్న ఆశాభావాన్ని ఆర్థిక, సమాచార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ రజతోత్సవాల సందర్భంగా నేటి సాయంత్రం గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ సభకు శ్రీ రంగారెడ్డి అధ్యక్షత వహించారు. సభను ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభించారు.

అసోసియేషన్ నిర్వహించిన బ్యాలెట్‌లో 1974 సంవత్సరానికి ఉత్తమ నటుడుగా ఎన్నికైన శోభన్‌బాబు, ఉత్తమనటిగా ఎన్నికైన వాణిశ్రీ, ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్ సత్యనారాయణ హాస్యనటుడు రాజబాబు, ఉత్తమ విలన్ ప్రభాకరరెడ్డి, సహాయ నటుడు చంద్రమోహన్, ఉత్తమ కొత్తనటి ప్రభ, ఉత్తమ కొత్తనటుడు దేవదాసు, ఉత్తమ దర్శకుడు విశ్వనాథ్, ఉత్తమ రజతంగా ఎన్నికైన దర్శకుడు దాసరి నారాయణరావు, సంగీత దర్శకుడు కె.వి. మహదేవన్, నేపథ్య గాయకుడు బాలసుబ్రహ్మణ్యం, నేపథ్యగాయని జానకి, ఉత్తమ ఛాయాగ్రహణ దర్శకుడు వి. ఎస్. ఆర్. స్వామి, ఉత్తమ చిత్రం అల్లూరి సీతారామరాజు నిర్మాత జి. హనుమంతరావు. డిస్ట్రిబ్యూటర్లు తారకరామ ఫిలింస్ తరపున శ్రీ ఎం. సీతారామారావు బహుమతులు స్వీకరించారు. నటి జమున కూడా సభలో పాల్గొన్నారు.

తమ అభిమాన తారలను చూడడానికి వేలాదిగా వచ్చిన ప్రజలలో (ముఖ్యంగా స్త్రీలతో) సభ ఆవరణ క్రిక్కిరిసి పోయింది.

తెలుగులో ఏడాదికి సుమారు 80 చిత్రాలు నిర్మాణం అవుతుంటే, వాటిలో రాష్ట్రంలో నిర్మాణం అయ్యేవి ఎక్కువగా జరిగిన సంవత్సరాన్ని తీసుకున్నప్పటికీ పదికూడా వుండడంలేదని శ్రీ రంగారెడ్డి అన్నారు. దేశంలో ద్వితీయ స్థానం పొందుతున్న తెలుగు చిత్ర రంగాన్ని తెలుగు ప్రాంతంలో అభివృద్ధి చేయాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం అనేకమైన సౌకర్యాలు, ప్రోత్సాహక పథకాలు చేపట్టిందని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో ఇదివరకే పనిచేస్తున్న స్టుడియోతోపాటు, ఇద్దరు పెద్ద హీరోలు కూడా నగరంలో స్టుడియో నిర్మాణాన్ని చేపట్టారని, అందువల్ల వచ్చే ఏడాది రాష్ట్రంలో చిత్రాల నిర్మాణం కనీసం 25 అయినా వుండగలదని సమాచారశాఖ మంత్రి ఆశించారు.

పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు రావడాన్ని శ్రీ రంగారెడ్డి ప్రస్తావించి, ప్రజలు చూపుతున్న ఉత్సాహం దృష్ట్యా, ప్రభుత్వం ఎటా జరిపే నంది బహుమతుల ఉత్సవాన్ని వచ్చే సంవత్సరం విజయవాడలో జరుపగలదని ఆయన హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. సాంఘిక సమస్యలను కథావస్తువుగా తీసుకుని, ప్రయోజనాత్మకం, ప్రబోధాత్మకం అయిన చిత్రాలు తీయాలని ఆయన సూచించారు.

ఉత్తమనటుడుగా, శ్రీ రంగారెడ్డినుంచి బహుమతిని స్వీకరించిన శ్రీ శోభన్‌బాబు మాట్లాడుతూ, సహాయ నటుడుగా కాక, ఉత్తమ నటుడుగా ఎన్నిక కావాలన్న తమ చిరకాల వాంఛ నెరవేరినందుకు సంతోషం వ్యక్తంచేశారు. ప్రజల అభిమానంతో, పెద్దల ఆశీర్వాదంతో ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి కృషిచేయగలమని అన్నారు. కుమారి వాణిశ్రీ, నటి ప్రభ, రాజబాబు ఉచితరీతిన కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీమతి జమున, ప్రభ, ఎస్. వి. బాలసుబ్రహ్మణ్యం, జానకి పాటలలోను, రాజబాబు హాస్య సంభాషణలలోను, వాణిశ్రీ తమ ఫలోక్తులలోను ప్రేక్షకులను ఆహ్లాదపరచారు. ప్రజల కోర్కెపై "స్వర్గం-నరకం"లో విలక్షణమైన పాత్ర ధరించిన దర్శకుడు దాసరి నారాయణరావు కూడా ప్రసంగించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ బయిన వీరరాఘవరావు, శ్రీమతి బయన వీరరాఘవరావు నటీనటులను వస్త్రాలతో సత్కరించారు. అసోసియేషన్ తరపున శ్రీ భరద్వాజను, శ్రీ వీరరాఘవరావును శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సత్కరించారు.

ఉత్తమ నటికి యివ్వడానికి రోలింగ్ షీల్డ్‌ను శ్రీమతి జమున, ఉత్తమ హాస్య నటులకి రోలింగ్ షీల్డ్‌ను శ్రీ రాజబాబు అసోసియేషనుకు బహూకరిస్తున్నట్టు సభలో ప్రకటించారు.

బర్కిలీ కంపెనీవారు నిర్వహించిన వ్యాపారం పోటీలలో గెలుపొందినవారికి కుమారి ప్రభ బహుమతులు అందజేశారు.

మూడు రోజులపాటు జరిగిన రజతోత్సవాలు భారీ ఎత్తున నిర్వహించడంలో తోడ్పడిన ఆహ్వాన సంఘంవారికి, నటీనటులకు ఉత్సవాలను నడిపించిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు, దుర్బలవర్గాలకు యూనియన్ బ్యాంకి ఋణాలు

గణపవరంలో మంత్రి శ్రీ చనమోలుచే ప్రదానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 14—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుతో దేశంలో దళారీలు, వడ్డీ వ్యాపారులు నిర్మూలింపబడుతున్నారని, ఈ సమయంలో ప్రజలు బ్యాంకింగ్ అలవాటును నేర్చుకుని తమ ధనాన్ని భద్రపరచుకోవలెనని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు మొన్న అభిభాషించారు.

గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు ఆనుకునివున్న గణపవరం ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ ఆవరణంలో యూనియన్ బ్యాంకి ఆఫ్ ఇండియా ఉత్సవపాడు శాఖ ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీ వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొని బ్యాంకివారి ఋణాలను బలహీన వర్గాలవారికి పంచారు

ఎనిమిదికోట్ల రూపాయల మంచి 14 కోట్లకు రహదారుల నిర్మాణానికి విధులను పెంచామని, 50 శాతం ప్రజలు భరిస్తే ప్రభుత్వం రహదారులను అభివృద్ధి చేస్తుందని, పెదనందిపాడు-చిలకలూరిపేట రహదారిని మంజూరు చేశామని, వర్షాలకారణంగా నిర్మాణం స్తంభించినదని మంత్రి అన్నారు.

28 కోట్ల రూపాయలు డిపాజిట్లు వుండగా 36 కోట్లు రైతులకు ఋణాలను ఇచ్చినందుకు బ్యాంకిని మంత్రి అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన యూనియన్ బ్యాంకి రీజినల్ మేనేజరు శ్రీ జి. సత్యనారాయణరావు ప్రసంగిస్తూ, కడచిన నాలుగు సంవత్సరాలలో ఆంధ్రరాష్ట్రం రైతులకు 36 కోట్లు ఋణాలను ఇచ్చారన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి మాట్లాడుతూ వడ్డీ వ్యాపారుల నిర్మూలనకు బ్యాంకులకు అప్పులు ఇవ్వవలసిన బాధ్యత వచ్చినదని, గ్రామస్థుల డిపాజిట్లను అదే గ్రామాలలోనే మరల ఋణాలుగా ఇవ్వవలెనని సూచించారు.

శాసనసభ్యులు శ్రీ బొప్పాల సత్యనారాయణ ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం అవశ్యకతను వివరించారు.

శ్రీ కందిమళ్ళ పిల్లయ్య రైతుల సమైక్యతను కోరారు. సర్వశ్రీ తోట భరతుడు, శ్రీ సోమేపల్లి సాంబయ్య, శ్రీ జె. రాజగోపాలరావు ప్రభృతులు సభలో ఉపన్యసించారు.

లక్ష 86 వేల 575 రూపాయలను 109 మంది వ్యవసాయదారులకు, రు 75.450 లను 40 మంది వ్యవసాయ మహిళా కార్మికులకు, 12 వేలను 80 మంది చర్మకారులకు, రు 75 500 లను 29 మంది పూళ్లలో తిరుగుతూ వ్యాపారం చేసుకునే చిన్న పశువ్యాపారులకు, రు 5,700 19 మంది కుమ్మరులకు బ్యాంకివారు ఋణాలు వ్యక్తిగత హామీతో ఇచ్చారు.

తొలుత బ్యాంకి వ్యవసాయాభివృద్ధి అధికారి శ్రీ రవీంద్రనాథ్ స్వాగతం పలికారు. చివరలో శ్రీ ఎన్. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

మంత్రి మార్కెటింగ్ కమిటీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రాన్ని, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉన్నవ చింపయ్య ప్రధాని చిత్రాన్ని ఆవిష్కరించారు.

ఇండియా—శ్రీలంక మైక్రోవేవ్ లింక్

న్యూఢిల్లీ, డిసెంబరు 14— 960 ఛానల్స్ శక్తిగల వైడ్ బ్యాండ్ మైక్రోవేవ్ లింకుకు సంబంధించి ఇండియా-శ్రీలంకల మధ్య సాంకేతిక వివరాలు రూపొందించారు.

శ్రీలంక సాంకేతిక ప్రతినిధివర్గం ఇండియా తంతి తపాలాశాఖ నిపుణులతో చర్చలు పూర్తిచేసింది.

1973లో శ్రీమతి గాంధి శ్రీలంకలో పర్యటించినప్పుడు, మైక్రోవేవ్ లింక్ ప్రాజెక్టుకు భారతీయ పరికరాలను అమర్చి, తద్వారా వ్యయాన్ని భరించడానికి ఇండియా అంగీకరించింది. ఈ పరికరాల విలువ 2.75 కోట్ల రూపాయలు.

ఈ మైక్రోవేవ్ లింక్‌వల్ల, మదురై-కొలంబో మధ్య సంబంధాలు ఏర్పడతాయి. దీని దూరం 400 కిలోమీటర్లు.

కిరోసిన్‌పై స్థానిక సుంకాల తగ్గింపుకు కేంద్రమంత్రి సూచన

ఖాన్‌పూర్, డిసెంబరు 14— వినియోగదారులకు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలోనివారికి అందుబాటులో ఉండేటట్టుగా చేసే విధి కిరోసిన్‌పై అమ్మకం పన్నుతో పాటు స్థానిక సుంకాలను తగ్గించవలసిందిగా కేంద్ర పెట్రోలియం, రసాయనిక పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె.డి.మాలవీయ నేడు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ప్రస్తుతం అమలులో ఉన్న స్థానిక పన్నుల విషయాలలో అవసరమైన సర్దుబాట్లను రాష్ట్రప్రభుత్వాలు చేసే పక్షంలో కిరోసిన్ ధరను స్వల్పంగా తగ్గించవచ్చునని ఆయన అన్నారు.

ఈజిప్ట్‌లో ఆయుధాల ఫ్యాక్టరీ నిర్మాణానికి ఫ్రాన్స్ అంగీకారం

కైరో, డిసెంబరు 14— ఈజిప్టులో ఆయుధాల ఫ్యాక్టరీ స్థాపనకు ఫ్రాన్స్ సూత్రప్రాయంగా అంగీకరించినది. ఉభయదేశాల అధ్యక్షుల చర్చలలో అంగీకారం కుదిరినది.

కైరోలో భూగర్భ రైల్వేను నిర్మించడానికి కూడా ఫ్రాన్స్ హామీ ఇచ్చినది.

అలాగే అల్యూమినియం ఫ్యాక్టరీ స్థాపనకు ఫ్రాన్స్ సహాయం చేస్తుంది.

800 కోట్ల డాలర్ల ఖర్చుతో నిర్మించే ఆయుధాల కర్మాగారం జెట్ విమానాలను, తదితర ఆయుధాలను ఉత్పత్తి చేస్తుంది.

సౌదీ అరేబియా, కాతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ ప్రాజెక్టుకు ధన సహాయం చేస్తున్నాయి.

పుదుచ్చేరిలో కమ్యూనిస్టు పార్టీ స్వర్ణోత్సవాలు

పుదుచ్చేరి, డిసెంబరు 14— భారత కమ్యూనిస్టుపార్టీ వజ్రోత్సవాలు ఇక్కడ ప్రారంభమైనాయి. పుదుచ్చేరిలోని 50 గ్రామ పంచాయితీలలో కమ్యూనిస్టు పార్టీ పతాకాలను ఆవిష్కరించారు.

ప్రతి పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంలో సైన్స్ మ్యూజియం

గుంటూరు సభలో రాష్ట్ర విద్యామంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 14—పోస్టు గ్రాడ్యుయేట్—కేంద్రాలు వున్న ప్రతి చోట సైన్స్ మ్యూజియంలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు చెప్పారు.

నేడిక్కడ స్టాల్‌గరల్స్ హైస్కూలులో రాష్ట్ర శాస్త్ర పరికరాల ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

21 జిల్లాలకుచెందిన వివిధ పాఠశాలలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. సుమారు 800 రకాల శాస్త్ర పరికరాలను ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేశారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలందరి చిత్రపటాలను ఈప్రదర్శనలో ప్రదర్శించారు.

కోటి రూపాయల వ్యయంతో త్వరలో హైదరాబాద్‌లో ఒక సైన్స్ మ్యూజియం ఏర్పాటుచేయటం జరుగుతుందని మంత్రి చెప్పారు. విద్య, పురావస్తు శాఖల అధికారులు, డాక్టరు కె. ఎల్. రావు అందుకు పథకాలు తయారు చేయటానికి ఇటీవల హైదరాబాద్‌లో సమావేశమైనారని ఆయన చెప్పారు. తిరుపతిలో కేంద్రప్రభుత్వపు సహకారంతో సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేయడానికి తిరుపతి దేవస్థానం కూడా అంగీకరించిందని ఆయన తెలియజేశారు.

పరిశ్రమలకు, విద్యకు మధ్య అఘాతాన్ని పూడ్చడానికి శాస్త్ర పరికరాల ప్రదర్శనలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని మంత్రి చెప్పారు. పిల్లల ప్రయోజనాల కోసం సైన్సును ప్రోత్సహించడానికి సాహిత్యాన్ని తయారు చేయవలసిందని ఆయన పరిశ్రమల యజమానులకు సలహా యిచ్చారు. పాఠశాల స్థాయిలో తన భవిష్యత్తు తీర్చిదిదుకోడానికి పిల్లలకు శిక్షణా కేంద్రం కల్పించడం విధియని ఆయన అన్నారు.

తరగతులలో బోధించడంగాక, పరికరాలను ప్రదర్శించాలని ఉపాధ్యాయులకు మంత్రి సలహా ఇచ్చారు.

శాస్త్ర పరికరాల ప్రదర్శనలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకున్నవారికి స్కాలర్‌షిప్పులు ఇస్తామని శ్రీ కృష్ణారావు ప్రకటించారు.

ఈ భావాన్ని ఉపాధ్యాయులలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదనికూడా ఆయన చెప్పారు.

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణ సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని 50 శాతం పాఠశాలలో తగిన లేబరేటరీ సౌకర్యాలు లేవని ఆయన చెప్పారు.

శ్రీ సి. గోపీనాథరావు సాంకేతం చెప్పారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చేయడం ఈ ప్రదర్శనల ఉద్దేశం అని ఆయన అన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి శారద హెచ్. రావు ఈ ప్రదర్శన ఏర్పాటుకు తోడ్పడినవారికి కృతజ్ఞతలు తెలియజేసి, వందన సమర్పణ చేశారు.

ఈ ప్రదర్శన నేటినుంచి 18వ తేదీ వరకు ప్రజలు చూడడానికి వుంచుతారు.

నాగాల్యాండ్‌లో త్వరలోనే సంపూర్ణ శాంతి స్థాపన

కేంద్రంతో చర్చలలో స్వయంగా ఫిజో పాల్గొనే సూచన

కోహిమా, డిసెంబర్ 14—ప్రస్తుతపు శాంతిసాధన యత్నాలు సవ్యంగా కొనసాగుతున్న దృష్ట్యా నాగాల్యాండ్‌లో త్వరలో సంపూర్ణ శాంతి నెలకొంటుందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

భారత రాజ్యాంగం పరిధిలో నాగా సమస్య పరిష్కారానికై కేంద్ర ప్రభుత్వంతో చర్చలలో నాగా ప్రతినిధి వర్గానికి ఫిజో నాయకత్వంవహించవచ్చునని అజాత నాగ ఉద్యమ "ఫెడరల్ ప్రభుత్వం" నిర్ణయం గైకొన్నది.

స్వతంత్ర నాగరాజ్య సాధన లక్ష్యానికై లొంగక చేసిన ప్రతిజ్ఞను ఫెడరల్ ప్రభుత్వ అధ్యక్షుడు ఉపసంహరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని నాగ సమస్య పరిష్కారానికి చర్చలు జరపాలన్న కాంక్షను ఫిజో ఇటీవల వ్యక్తంచేశారు

ప్రతినిధివర్గంలో ఫిజో పాల్గొనేందుకు వీలుగా కొన్ని మార్పులను కూడా ఫెడరల్ ప్రభుత్వం ప్రకటించింది.

తిమ్మసముద్రంలో శ్రీ గోరంట్ల వెంకన్న వర్ధంతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, డిసెంబరు 15—ఇటీవల తిమ్మసముద్రం గ్రామంలో 'విద్యాదాత' శ్రీ గోరంట్ల వెంకన్న 28వ వర్ధంతి పెద్ద ఎత్తున జరిగింది. సభకు ప్రకాశం జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ డి. జె. జగన్నాథరాజు అధ్యక్షతవహించారు

ఈ సందర్భంగా ఎలుపుడు ప్రముఖ ఆయుర్వేద, వైద్యశాస్త్ర నిపుణులు, సంస్కృత, ఆంధ్రభాషా కవులకు, పండితులకు సన్మానాలు జరిగాయి.

సర్వశ్రీ ప్రకాశకవి చంద్ర శతకవి, పి. జగదీశ్వర, బృందావనం రంగాచార్యులు, "ఉషశ్రీ", పి. ప్రసాదరాయ కులపతి, రావిమూతల కోటేశ్వరశర్మ, ప్రభావ హనుమచ్ఛాస్త్రి, బత్తుల సత్యనారాయణ, గోరంట్ల వెంచుపుణ్యయ్య, గోరంట్ల హనుమంతరావు, అచ్యుతుని మల్లికార్జునరావు ప్రభృతులు శ్రీ వెంకన్న విద్యాసేవలను ప్రస్తుతిస్తూ సభలో ప్రసంగించారు.

ఓరియంటల్ కాలేజిలో విద్యాభ్యాసం చేస్తున్న ఉత్తమ విద్యార్థులకు స్థానిక ప్రముఖులు శ్రీ గోరంట్ల రాఘవయ్య పుస్తకాలను బహూకరించారు.

నెల్లూరులో ఉద్యోగుల సాంస్కృతికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, డిసెంబరు 15— ఇటీవల అయిదు రోజులపాటు స్థానిక టౌన్ హాల్‌లో రోడ్డు ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్బువారు సాంస్కృతికోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.

ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ విధాన సభాధ్యక్షులు శ్రీ రేపాల దశరథ రామరెడ్డి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ కె. రామచంద్రారెడ్డిగారు ఉత్సవాలను ప్రారంభించారు. నెల్లూరు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి పన్నెండవ సాంస్కృతికోత్సవ విశేష సంచికను ఆవిష్కరించారు. రోడ్‌ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్బు అధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. బాజీ స్వాగతం పలికారు.

కళోత్సవాలను, సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ ఓ. మురారి ఎంతో నైపుణ్యంతో

ఆంధ్ర యూనివర్శిటీ బి. ఎ., బి. కామ్.

బి. ఎస్‌సి. పరీక్షా ఫలితాలు

వాల్తేర్, డిసెంబరు 15— ఆంధ్ర యూనివర్శిటీ గత అక్టోబరులో నిర్వహించిన బి ఎ., బి.కామ్. (మోడిఫైడ్ రెగ్యులేషన్స్) మూడవ సంవత్సరం పరీక్షలలో ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

బి. కామ్. డిగ్రీ పరీక్ష

మూడవ సంవత్సరం

ఫస్టు క్లాసు: ఎవరూలేరు.

సెకండ్ క్లాసు: 62 224

థర్డు క్లాసు: 123 665 664-బి

మొత్తం పరీక్షలో: ఎవరూ లేరు.

బ్యాంకింగ్ ప్రిన్సిపిల్స్‌అండ్ ప్రాక్టీస్: 14 19 51 63 110 13 22 64 79 223 33 37 309 14 52 56 66 73 74 447 49 50 69 523 26 28 57 96 98 600 05 80-ఎ 38-బి 42-బి 48-బి 54-బి 77-బి 79-బి 97-బి 712-బి 18-బి 75 80 83 85 87 88 91 99.

బిజినెస్ ఆర్గనైజేషన్: 15 33 38 39 51 55 59 62 97 120-ఎ 24 73 229-ఎ 35 318 38 523 26 41 46 53 62 64 698-బి 54-బి 77-బి 79-బి 93-బి 708-బి 10-బి 83-ఎ 88 802.

మర్కంటైల్ లా: 45 52 54 58 60 92 96 114 20-ఎ 64 65 69 73 75 93 211 13 20 37 314 28 51 68 73 79 468 598 99 640 48 54-ఎ 56-బి 59-బి 62-బి 68-ఎ 76 703-బి 07-బి 09-బి 12-బి 19-బి 83-ఎ

అడ్వాన్స్ అకౌంటింగ్: 2 18 26 35 38 97 98 111 21 22 62 202 15 16 23 27 309 18 19 21 23 24 38 40 41-బి 63 70 73 444 44-బి 50 70 545 65 601 03-ఎ 06 09 39 81 88 49-బి 71-బి 90-బి 97బి 708-బి 09-బి 11-బి 12-బి 13-బి 802

ఆడిటింగ్:

35 38 56 64 99 117 22 72 85 95 221ఎ 23 30 37 40 318 40 53 66 68ఎ 73 74 504ఎ 23 40 44 52 56 64 607 42 48 86 95బి 48బి 49బి 68బి 97బి 709బి 10బి 12బి 18బి 81 87 88 99.

ఎలెక్ట్రిక్ సర్క్యిట్

6 52 172 207 21ఎ 37 309 11 37 61 63 66 68-ఎ 73 448 56 64 514 23 28 38 52 606 39 58 82 84-బి 88-బి 79-బి 95-బి 701-బి 04-బి 10-బి 12-బి 83-ఎ 87 88 95 802.

ఈ దిగువ నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు:

188 330 336 520-ఎ 608 50 51 53 55-ఎ 77 87 97-బి 47-బి

ఈ దిగువ నంబర్లు విత్‌హెల్డ్ చేశారు: 636 683.

అభ్యర్థుల మార్క్స్ స్టేట్ మెంట్లు డిసెంబరు 20 వ తేదీ తర్వాత ఆయా అభ్యర్థులకు పంపుతారు.

ప్రొవిజినల్ సర్టిఫికెట్లకొరకు అభ్యర్థనలు డిసెంబరు 18 వ తేదీ తర్వాత స్వీకరిస్తారు.

బి. ఎ. డిగ్రీ పరీక్షలు

(ఎం. ఆర్.)

మూడవ సంవత్సరం

ఫస్టు, సెకండు, థర్డు క్లాసులలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

మొత్తం పరీక్ష:

10157 369 72 28 50 652 60 92 865 963 75 1054 96 215 57 59 87 94 301 452.

హిస్టరీ: 10015 21 26 31 37 49 50 56 57 58 62 71 106 12 20-ఎ 20-బి 21 21-ఎ 22 25 53 58 64 68 71 78 219 26 27 43 47 66 67 72 3 7 19 28 29 31 39 40 42 47 81 82 84 501 04 05 06 19 25 35 43 45 48 58 61 66 650 58 77-A 86 94 96 97 765 66 67 68 80 81 83 88 843 79 940 44 62 76 77 80

11032 38 40 61 111 13 15 17 27 97 208 13 17 20 21 22 42 44 65 430 71 95 96 428 30 31 39 40 50 57 58

ఎకనామిక్స్: 10154 55 217 31 77 87 88 98 301 02 06 12 13 27 29 31 530 34 46 48 52 673 84 90 91 851 59 60 940 43 45 50 55 56 60 61 62 1051 57 61 66 86 106 12 206 18 60 68 77 79 81 82.

పొలిటిక్స్:

10003 06 09 నుంచి 13 21 25 28 30 31 37 41 42 43 45 46 61 112 39ఎ 41 47 49 56 61 70 72 74 208 09ఎ 14 19 20 29 39 42 44 48 67 72 79 81 84 86 90 91 92ఎ 306 07 10 17 22 24 25 26 28 38 42 47 49 51 53 54 62 63 66 67 70 74 75 77 82 84 87 89 500 06 07 08 14 16 25 29 31 32 36 37 38 39 45 47 51 52 55 57 62 63 64 68 649 51 58 73 82 88 97 702 14 77 80 83 89 800 04 09 10 13 15 16 17 20 40 43 52 54 56 57 72 80 81 82 83 947 49 69 1030 40 66 72 73 75 87 91 94 95 103 04 06 07 08 09 11 16 17 21 22 23 26 94-ఎ 97 211 16 29 36 42 53 58 65 72 75 80 99 300 08 09 11 469 41 45 46 48 50 51 56 59

మాథమెటిక్ i కోర్సు: 10255 63 522 669 70 776 831 32 956 1050 87 190 231 34 38 433 34 37

మాథమెటిక్స్ ii కోర్సు: 10151 256 256-బి 1080 81

ఫిలాసఫీ: 10405-ఎ 510 773 1050 1135

సైకాలజీ: 10773 మాత్రమే

సోషియాలజీ: 10235 341 515 653 815 16 974 1300 455.

అర్థశాస్త్రం: 10954 10983.

సంస్కృతం: ఎవరు లేరు.

తెలుగు: 10018 ఎ3 120-బి 121-ఎ 69-బి 70 71 73 76 251 332 35 47 56 58 61 68 75 99 404 569 75 664 96 701 02 72 870 71 77 78 952 76 78 79 81 83 124 223 25 302 03 04 08 20 431 56 56-ఎ 63.

హిందీ:—10567 867.

ఉర్దూ:—10377 మాత్రమే.

ఇంగ్లీష్:—10574 705 09 86-ఎ 833 1073 1317 1462.

బి. కామ్ - సెకండ్ ఇయర్ - న్యూ స్కీమ్

పార్ట్ — 1

ఫస్ట్ క్లాస్: 7930-ఎ 9076 11673-ఎ

సెకండ్ క్లాస్: 2323 3070 4186 11626.

థర్డ్ క్లాస్: 16 67 74 213 23 404 06 691 724 28 30 31 67 99 806 1064 83 241 99 348 77 91 92 413 77 82 85 86 90 529 632 81 726 27 48 68 82 886 87 94 98 915 2153 78 274 82 90 302 08 508 20 641 3008 66 170 77 520 37 55 795 97 800 02 14 25 999 4038 91 132 47 204 06 23 330 439 642 66 735 52 74 955 5058 91 107 353 78 89 518 681 827 943.

6020 25 74 84 264 66 440 41 43 46 47 523 36 43 44 58 81 602 769 7034 41 151 55 59 91 95 207 83 409 42 64 72 683 93 712 23 47 60 64. 8075 81 104 63 95 97 213 410 501 68 79 84 843 66 73 74

9053 66-ఎ 72 162 97 270 91 469 72 75 78 80 87 503 07 15 62 671 83 87 703 14 15 25 49

10034 52 137-ఎ 49 279 96 320 30 32 583 89 742-ఎ 946 1015 25 57 76 87 118 33 91 219 515 40 43-ఎ 51 55 59 612 38 56 760 801 943 54 57

పార్ట్ I—హోల్ ఎగ్జామినేషన్:

66 231 405 582 83 606 12 725 1035 257 362 442 739 63 76 2019 268 570 94 869ఎ 90 91 3175 377ఎ 538 742ఎ 4328 734 495 628 70 95 715 5328 92 468 808 6013 517 55 59 68 96 7690 780ఎ 929ఎ 99 8096 9031ఎ 405 66 755 10251ఎ 324 468 73 508 22 40 50 81 608ఎ 959 71 1195 602 72.

పార్ట్ II

పార్ట్ II హోల్ ఎగ్జామినేషన్: 206 13 636 76 825 1064 226 433 2524 696 976 3070 377-ఎ 4330 450 950 74 5321 7732 928 30-ఎ 8475 781 9300 11 472 530 704 55 10264 971 11673-ఎ.

బి. ఎస్‌సి. న్యూస్కీమ్

మూడవ సంవత్సరం

పార్టు 1 పరీక్ష ఫలితాలు

సెకండ్‌క్లాస్: 2363 4255 5022 716

థర్డ్‌క్లాస్: 2010 14 16 58 60 68 70 92 101 07 08 11 87 89 92 93 263 65 66 70 77 80 86 345 49 50 53 65 57 59 70 85 ఎ 90 93 95 97 400 03 12 13 34 50 58 537 43 51 52 55 56 57 59 63 67 72 73 721 28 32 34 36 47 52 53 54 62 67 92 93 801 05 07 09 10 11 13 14 23 30 31-ఎ 37 41 45 58 61 65 83 87 970 80 3019 22 61 63 64 66 68 72 128 28-ఎ 39 58 61 69 70 75 215 19 318 19 20 27 30 38 42 55 68 73 89 403 08 507 09 10 11 13 15 19 22 24 26 27 636 59 82 736 37 38 47 827 29 33 34 38 44 58 65 69 83 89 94 95 900 13 22 29 39 42 56 61.

4088 104 13 16 25 27 32 33 38 41 47 49 50 200 46 51 53 64 65 75 76 78 79 80 82 84 91 303 10 12 17 21 25 27 33 38 56 63 74 460 71 73 76 77 84 85 87 93 96 502 04 10 62 64 78 79 80 82 86 87 89 91 92 93 96 661 62 65 67 69 72 73 74 80 81 83 84 85 86 88 90 93 701-ఎ 55 79 840 43 47 50 51 53 69 76 77 78 85 88 904 14 15 16 24 94

5008 13 27 100 01 36 44 29 33 34 39 45 46 56 62 63 64 65 69 75 85 87 89 92 382 85 87 402 05 07 410 62 73 97 501 10 13 14 42 45 ఎ 48 57 65 84 85 87 90 93 94 96 97 99 600 01 04 05 06 07 08 11 12 16 21 22 25 31 32 95 99 703 27 46 71 859 62 65 66 68 71 73 77 80 83 90 974 76 88 91 6087 144 56 60 209 11 13 27 29 30 79 303 419 59 69 83 96 97 514 25 34 48 49 58 64 65 72 87 90 93 95 604 05 12 13 727 28 36 39 41 42 43 44 45 48 49 812 12-ఎ 17 27 30 44 45 46 48 51 52 54 నుంచి 59 69 70 920 71 78 85 91 93

7007 26 31 34 39 41 45 48 50 56 59 96 104 08 44 62 71 77 209 11 18 26 30 86 నుంచి 89 91 312 15 17 19 98 99 400 04 10 14 16 20 21 27 54 61 77 80 91 93 94 97 500 01 05 06 609 42 43 706 07 13 14 18 21 22 24 36 817 20 74 81 914 58 59 77

8001 09 11 38 121 205 07 33 40 47 48 54 56-ఎ 70 75నుంచి77 83 88 341 43 47 55 84 450 52 60 64 503 05 06 08 23 26 28 31 39 40 46 67 610 16 25 26 71 89.

కాంగ్రెసు నాయకుని హత్యపై దర్యాప్తు

గుజరాత్ పి.సి.సి. అధ్యక్షుని విజ్ఞప్తి

అహ్మదాబాద్, డిసెంబరు 15— కాంగ్రెసునాయకుడు, నలయానగర్ పంచాయతీ అధ్యక్షుడు ఇబ్రహీం బరేషి హత్య పంచాయతీ ఎన్నికలసందర్భంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో జరిగిన ఘటనలపై దర్యాప్తు జరిపించాలని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ హితేంద్రదేశాయ్ విన్న రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

బరోడా జిల్లాలోని గిరిజన ప్రాంతమైన నస్వాడీ తాలూకా పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ షామల్ దాస్ భగవాన్ దాస్‌పై జనతా ఫ్రంట్ కార్యకర్తలుగా పేర్కొనబడినవారు దౌర్జన్యం చేసినట్టు తనకు టెలిగ్రాం వచ్చిందని కూడా శ్రీ దేశాయ్ చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై మరి రెండు దౌర్జన్య ఘటనలు జరిగినట్టు కూడా శ్రీ దేశాయ్ ఆరోపించారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వం వర్గాలు ఈ ఆరోపణలను తిరస్కరించాయి. కాల్పుల సంఘటన మినహా ఎట్టి ఇతర సంఘటనలు జరుగలేదని వారు పేర్కొన్నారు.

కాల్పుల కేసుకు సంబంధించి విన్న అర్ధరాత్రి ముగ్గురిని అరెస్టు చేసినట్టు రాష్ట్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి తెలిపారు.

సంస్థా కాంగ్రెస్ నాయకుని ఖండన

నలయానగర్ పంచాయితీ అధ్యక్షుని హత్యలో జనతాఫ్రంట్‌కు ఎట్టి సంబంధం లేదని సంస్థా కాంగ్రెస్ పి. సి. సి. కార్యదర్శి శ్రీ ఇందూభాయ్ పటేల్ విన్న చెప్పారు.

కాకినాడ(ఎయిడెడ్ ఎలెక్ట్రికల్ వర్క్సు రిటైండర్సు అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవం ఇటీవల శ్రీ కిలం అజ్జనరావు అధ్యక్షతన జరిగినది. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వ్యవసాయ రంగంపై పన్ను విధింపు ఆవశ్యకత

రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై రిజర్వుబ్యాంకి అధ్యయనంలో వెల్లడి

బొంబాయి, డిసెంబరు 15— రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై ఇటీవల జరిగిన సర్వే ఫలితాలు 1975 సెప్టెంబరులో రిజర్వు బ్యాంకి తన బులిటెన్‌లో వివరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక వనరులను పెంపొందించుకొనడానికి వ్యవసాయ రంగాన్ని వినియోగించుకొనవలసిన అవశ్యకత కలదని ఆ అధ్యయనంవల్ల వెల్లడైనది.

ఈ అధ్యయనం ఫలితాలు విన్న ఇక్కడ విడుదలైనాయి.

జాతీయ ఆదాయం పెరుగుదలకు తగినంతగా రాష్ట్రాలకు ఆదాయం పుండడంలేదు. పన్నుల పెరుగుదలతోబాటు ధరలు కూడా తీవ్రంగా పెరిగినా పన్నుల వల్ల రాష్ట్రాల ఆదాయం జాతీయఆదాయం నిష్పత్తిపిబట్టి చాలాతగ్గిపోయింది. 1972-73 లో 4.9 శాతం వుండగా, 1973-74లో 4.7, అటు తరువాత 1974-75 లో 4.5 శాతానికి తగ్గిపోయింది.

ఇలా తగ్గిపోవడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ ఆదాయంపై పన్ను విధింపకుండా కొన్నింటిమీదనే పన్నులు విధింపడం జరుగుతున్నది.

1975-76 మేలో మిగులు 10కోటుకాగా పెక్కు రాష్ట్రాలలో దారుణమైన వరదలు, తుపానుల ఫలితంగా మిగులు అంతా లోటుగామారే అవకాశం వుంది.

కొన్ని రాష్ట్రాలకు ప్రణాళిక పెట్టుబడులను పెంచుకొనే అవకాశమే లేకపోయింది. బదులుగా ప్రణాళికేతరవ్యయాన్ని పెంచుకొనవలసిన అగత్యాన్ని కాదన దానికి వీలులేదు.

కేంద్రం ఆర్థిక పరిస్థితి చూస్తే బడ్జెట్‌లో సూచించినదానికంటె మించి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం వాటా పెంచగలదని ఆశించడానికి వీలులేని విధంగా వుంది. దీని అర్థమేమంటే రాష్ట్రాలు తమబడ్జెట్టులలోటును పూరించుకొనడానికి అప్పులలో పొదుపుగా వ్యవహరించక తప్పదు.

అనుభవం ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలపై అదనపు పెట్టుబడులలో కోత పడక తప్పదు. ఫలితంగా ఆర్థికాభివృద్ధి పెరుగుదల దెబ్బతింటుంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యం వైద్యం, విద్య, గృహనిర్మాణ రంగాలపై వ్యయం చేస్తుంది. ఈ రంగాలపై కోత విధించక తప్పదు. అలా జరుగకుండా వుండాలంటే అదనపు వనరులను పెంచుకొనడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముఖ్యంగా ఇంతవరకు ఉపయోగించుకొని వ్యవసాయ రంగంపై ఆధారపడక తప్పదు.

సర్వారాయ టెక్స్‌టైల్స్‌లో షాప్ కౌన్సిళ్ళు

కార్మికులలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 15— ప్రభుత్వ ఆదేశాన్ని పురస్కరించుకొని సర్వారాయ టెక్స్‌టైల్స్‌లో పనిచేస్తున్న కార్మికులలో షాప్ కౌన్సిల్, జాయింట్ కౌన్సిల్ అనే సంఘాలు ఏర్పాటుగురించి మొన్న ఫ్యాక్టరీ ఆవరణలో మేనేజరు శ్రీ మేకా అచ్యుతరామయ్య అధ్యక్షతన సభ జరిగినది.

ఈ సంఘాల ముఖ్యోద్దేశం కార్మికులకు యాజమాన్యంలో తగు తర్ఫీదు నివ్వడం, అధికోత్పత్తిని సాధించడానికి కార్మికుల సహాయ సహకారాలు తీసికోవడం అని శ్రీ అచ్యుతరామయ్య తెలిపారు.

సలహా సంఘాల ప్రాముఖ్యత, వాటి దార్శనికతలను తెలుపు అఫీషియల్ శ్రీ భావరాజు శేషగిరిరావు వర్క్సు యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కె. సూరన్న వివరించారు.

మొత్తంమీద షాపుల్లోను జాయింటు కౌన్సిల్‌కు ఆరుగురే కార్మిక ప్రతినిధులను, ఆరుగురు యాజమాన్య ప్రతినిధులను, మూడు షాప్ కౌన్సిళ్ళకు ఒక్కదానికి ఆరుగురు యజమాన ప్రతినిధులు, ఆరుగురు కార్మిక ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ ఎస్. ఎం. పరీఫ్ వందన సమర్పణ చేశారు.

దేశంలో ప్రయివేట్ రంగం అభివృద్ధి రేటు పెరుగుదల

1973-74 సంవత్సరం పరిశీలనలో వెల్లడి

బొంబాయి, డిసెంబరు 15— ప్రయివేట్ పరిశ్రమలు 1973-74 లో అదాయం ఉత్పత్తిలో అభివృద్ధి రేటును పెంచుకొనగలిగినట్టు రిజర్వు బ్యాంకి నే డిక్కడ విడుదలచేసిన బులిటిన్‌వల్ల తెలుస్తున్నది.

రిజర్వుబ్యాంకి మొత్తం 1650 మధ్యతరహా ప్రయివేట్ కంపెనీల అభివృద్ధిపై పరిశీలన జరిపింది.

మొత్తం అమ్మకాల (రిబేట్స్, డిస్కౌంట్స్, ఎక్సయిజ్ సుంకాలు, పన్నుల మొత్తం) పెరుగుదల రేటు తగ్గినట్టు, పన్నులు చెల్లించిన తరువాత లాభాలు గణనీయంగా పెరిగినట్టు. పట్టబడ్డమైన ఆంశల ఫలితంగా డివిడెండ్ల పంపిణీ తగ్గిపోవడం వీటన్నింటివల్లనికర లాభాలు పెరిగినట్టు అధ్యయనంలో వెల్లడైంది.

1972-73లో ఋణాల చెల్లింపులు అధికంగా వుంటే అధ్యయన సంవత్సరంలో బ్యాంకులనుంచి ఋణ సేకరణలో పెరుగుదల కన్పించింది.

పబ్లిక్ రంగం పరిశ్రమలు

1975 అక్టోబరులో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమాభివృద్ధి శాఖకు చెందిన పరిశ్రమల ఉత్పత్తి విలువ 785 కోట్ల 69 లక్షలు. ఈ నెలకు నిర్ణయించిన 838 కోట్ల 50 లక్షల రూపాయిల లక్ష్యంలో 93.7 శాతం అనగా 1974 అక్టోబరులో సాధించిన ఉత్పత్తికంటే 60.83 శాతం అధికం.

1975 ఏప్రిల్—అక్టోబరు నెలలలో సాధించిన ఉత్పత్తి 5 వేల 29 కోట్ల 79 లక్షలు. నిర్ణయించిన లక్ష్యంలో 93.56 శాతం. అనగా 1974 ఏప్రిల్—అక్టోబరు నెలలలో సాధించిన లక్ష్యంకంటె 57.22 శాతం.

అక్టోబరులో ఉత్పత్తి పెరుగుదలకు అయిదు సంస్థలు ప్రధాన దోహదకారులు. భారత్ అల్యూమినియం కంపెనీ (295 6 శాతం) హిందుస్తాన్ టోలో ఫిలింస్ (168.68 శాతం) ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్ (151.31 శాతం) హిందుస్తాన్ కేబిల్స్ లిమిటెడ్ (69.76 శాతం) టెనరీ ఫుట్‌వేర్ కార్పొరేషన్ (64.64 శాతం)

ఉక్కు విక్రయం పెరుగుదల

దేశం మొత్తంలోగల ఉక్కు గిడ్డంగుల నుంచి 1975 నవంబరులో 2 లక్షల 35 వేల టన్నులు విడుదలైంది. ఇదే నెలలో ఫ్యాక్టరీలనుంచి 2 లక్షల 25 వేల టన్నుల వరకు వచ్చింది.

కేంద్ర మంత్రులు శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీ కె. సి. పంత్, అంతర్జాతీయ నీటివనరుల సంస్థ అధ్యక్షుడు పెన్‌టిబాలతో కలిసి ప్రధాని శ్రీమతి గాంధి న్యూఢిల్లీ విజ్ఞానభవన్‌లో జరిగిన మహాసభకు వస్తున్నప్పటి చిత్రం

"కార్మికులపట్ల యజమానుల వైఖరిలో మార్పు అవసరం"

— మంత్రి శ్రీ అంజయ్య ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబరు 15— కార్మికులు వస్తువులను అధికంగా ఉత్పత్తిచేస్తే అట్టి అధికోత్పత్తివల్ల కలిగే ప్రయోజనాలను కార్మికులతో పంచుకొనడానికి యజమానులు సిద్ధపడే పరిస్థితి యేర్పడుతుందని కార్మికశాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య నిన్న ఇక్కడ అన్నారు.

"సంస్థల నిర్వహణలో కార్మికులు పాల్గొనే" అంశంగురించి ఒకరోజు జరిగిన సదస్సుకు కార్మికశాఖ మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ కార్మికులపట్ల, యజమానులు కార్మికులమధ్య సంబంధాలను గురించి పాత వైఖరులను, ప్రస్తుతకాలానికి పనికిరానట్టితమ అభిప్రాయాలను యజమానులు మార్చుకొనడం అవసరమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఈ సదస్సును ఏర్పాటు చేసింది.

పారిశ్రామిక వేతనం సూచించినట్టు సమ్మెలమీద, లాకౌట్‌ల మీద నిర్నిబంధంగా మారటోరియం ప్రకటించాలనే ప్రతిపాదనను సమర్థించడానికి తమ సిద్ధంగా లేనని మంత్రి అంజయ్య స్పష్టంగా చెప్పారు. సమ్మెలు, ఘెరావ్‌ల వల్ల ఉత్పత్తి దెబ్బతింటుందనే అభిప్రాయంతో తాను ఏకీభవించినా, అదే సమయంలో యాజమాన్యాలు కేవలం లాభాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని పని చేసే పద్ధతి వల్ల ఉత్పత్తి దెబ్బతింటుందని కూడా తాను అభిప్రాయపడుతున్నానని మంత్రి శ్రీ అంజయ్య విశదం చేశారు. వాటాదారుల ప్రయోజనాలను, కార్మికుల ప్రయోజనాలను, పరిశ్రమ ప్రయోజనాలను, సమాజం ప్రయోజనాలను కూడా యజమానులు దృష్టిలో పెట్టుకొనడమవసరమని మంత్రి చెప్పారు.

శ్రీ అంజయ్య తన ప్రసంగం కొనసాగిస్తూ, కార్మికులకు, యజమానులకు మధ్య పరస్పర విశ్వాసం ఇప్పటికీ లోపిస్తున్నదని అన్నారు. సంవత్సరాల తరబడి తాత్కాలిక ఉద్యోగాలలో వారిని ఉంచడంవంటి చర్యలద్వారా కార్మికులను యజమానులు దోచుకుంటున్న ఉదాహరణలు ఇప్పటికీ వున్నాయని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికుల స్థితిగతుల సంగతిని, అధికవేతనాలు ఇవ్వమని విరాకరించే కొంతమంది భూస్వాముల వైఖరి సంగతిని మంత్రి శ్రీ అంజయ్య ప్రస్తావించి, ఎరువులు, విద్యుత్ సరఫరా వంటి ఇతర ప్రోత్సాహాలను అధిక మొత్తాలు చెల్లిస్తున్న ఈ భూస్వాములు వ్యవసాయ కూలీల వేతనాలపట్ల ఇట్టి వైఖరి అవలంబించడం ఆశ్చర్యం కలిగిస్తున్నదని అన్నారు.

ప్రొడక్టివిటీ కౌన్సిల్ గౌరవ కార్యదర్శి శ్రీ మూర్తిరావు ప్రసంగిస్తూ, వేతనాలను ఉత్పత్తిలో ముడిపెట్టాలని సూచించారు. ఎంత ఉత్పత్తి చేశారనే ప్రాతిపదికన కార్మికులకు వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు.

హరిజనులకు 40 రిక్షాలు

కొయ్యలగూడెం, డిసెంబరు 15— పశ్చిమగోదావరిజిల్లా గోపాలపురం సమితి ప్రెసిడెంటు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు హరిజనులకు 40 రిక్షాలను, 12 టుట్టు మిషన్‌లను పంచారు.

50 మంది థాయ్‌లెండ్ జూలర్ల అరెస్టు

భారత సముద్ర జలాలలో చేపలుపడుతున్న నేరానికి

కటక్, డిసెంబరు 15— బంగాళాఖాతంలో భారతీయజలాలలో అక్రమంగా ప్రవేశించి చేపలుపడుతున్నదాయ్‌లెండ్‌కు చెందిన 50మంది జాలరులను భారత అధికారులు అరెస్టు చేశారు. రెండుట్రాలర్లను కూడ స్వాధీనం చేసుకున్నారు.

వారిని కోర్టు జైలుకస్టడీకి పంపినట్టు పోలీసులు తెలియచేశారు. పూరీకి 158కిలోమీటర్లదూరంలో చేపలుపడుతున్న వీరిని నౌకాదళం పట్టుకున్నట్టువారు చెప్పారు.

రాడ్డుఅమర్చివున్న ట్రాలర్లలోపాటు చేపలుపట్టేందుకు ఉపయోగించే పెక్కు పరికరాలను కూడ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

గరికపర్రు పంచాయతీ సర్పంచ్‌కి సన్మానం

మంటాడ, డిసెంబరు 15— కృష్ణాజిల్లా ఉయ్యూరులో శ్రీ లలిత కళాసమితివారు మొన్న గరికపర్రుగ్రామం ఉత్తమ పంచాయతీగా ఎన్నికయిన సందర్భంగా ఆ పంచాయతీ సర్పంచ్ శ్రీ సూరనేని వెంకట కృష్ణారావును మొన్న డాక్టరు మిక్కిలినేని సాంబశివరావు అధ్యక్షతన సన్మానించారు.

ఉయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు, ఘంటసేన్ కౌన్సిల్ చైయిర్మన్ శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావు, శ్రీ లలిత కళా సమితి కోశాధికారి శ్రీ వద్దిశోభనాద్రీశ్వరరావు, అడ్వొకేట్ శ్రీ మైనేని మోహనరావు, శ్రీ కృష్ణారావు కార్యదక్షతను ప్రశంసించారు. కార్యదర్శి శ్రీ శివరావు మన్నెగా అభినందనలతో సభ ముగిసినది.

విజయవాడలో స్కౌట్స్, గైడ్స్ శిక్షణ శిబిరం

విజయవాడ, డిసెంబరు 15— వచ్చే నెల మూడవ తేదీ నుంచి వరంగల్లులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ స్కౌట్స్, గైడ్స్ రజతోత్సవ క్యాంపూరీ నందు రాష్ట్రంగా భారత్ స్కౌట్స్ గైడ్స్ విజయవాడ శాఖ అసోసియేషన్ ఆధ్వర్యాన మున్సిపల్ స్టేడియంలో స్కౌట్ పెట్రోల్ లీడర్స్ ట్రయినింగ్ క్యాంపు వారంరోజులపాటు జరిపారు.

విజయవాడ అసోసియేషన్ కోశాధికారి శ్రీ కె. ధర్మారావు దాసికి ప్రారంభోత్సవం చేశారు. ముగింపుసభకు సి వి ఆర్. జి.ఎం. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. తేలప్రోలు రాజా హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి ప్రసాదరావు, స్కౌట్స్ అసిస్టెంట్ డిస్ట్రిక్టు కమిషనర్ శ్రీ వి. నాగేశ్వరరావు తదితరులు ఉపన్యసించారు. విజయవాడ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ పి.ఎలీషా వందనసమర్పణతో సభముగిసినది.

సర్వశ్రీ ఎ.వి ఆర్. ఆంజనేయులు, బి. రామారావు, ఎం. సూర్యనారాయణ సహాయంతో జిల్లాపరిషత్తు స్కౌట్స్ సూపర్‌వైజరు శ్రీ జి. వి. కృష్ణయ్య క్యాంపు ఆఫీసరుగా వ్యవహరించారు.

వర్గీకృత ప్రకటనలు

ఏజెంట్లు కావలెను.

మాయిక్క సిల్కు, కాటన్ కార్పెట్లు మరియు క్వాలిటీ బెడ్ షీట్లపై కమిషన్ ఏజెంట్లు కావలెను. దిగువ వారికి ఇంగ్లీషులో దరఖాస్తు చేయండి.

QUALITY TEXTILES,
Bhavani. P. O. (638 301)
(via) Erode, TAMILNADU.

కావలెను

1) ఇంగ్లీషు బోధించగల గ్రాడ్యుయేట్ లేక పోస్టుగ్రాడ్యుయేట్ స్త్రీలు 2) B.Ed ఉపాధ్యాయులు 3) 4వ తరగతి వరకు బోధించగల అధ్యక్షురాలు (ట్రైనింగ్‌కాని వారైనను) 4) గ్రేడు II తెలుగు పండిట్స్ కావలెను. విశ్వభారతి విద్యానికేతన్, గుడివాడ-కృష్ణాజిల్లా

లమ్మరము

జెర్సీ డైరీఫారం — నాగులదేవుపాడు

వైఫారములో నున్న జెర్సీ హోలెస్టైన్, గరన్సీ హెరిఫోర్డ్, సంకరజాతి ఆవులు, పెయ్యలు, దూడ్సు అంబోతు అమ్మకమునకు కలవు. కావలిసినవారు స్వయంగా సంప్రతించవచ్చును. (రూట్) ఏలూరు-జంగారెడ్డి గూడెం బస్సురూట్‌లో 6వ మైలువద్ద నాగులదేవుపాడుదిగవలెను. అడ్రసు: రావులపల్లి మదనమోహనరావు పెదవేగి (పోస్టు) (వయా) గొవన్నపాలెం ఏలూరు తాలూకా. ప. గో. జిల్లా.

టెండరు నోటీసు

కలవపాముల గ్రామపంచాయతీ

కృష్ణాజిల్లా గన్నవరము తాలూకా కలవపాముల గ్రామ పంచాయతీ కార్య నిర్వహణాధికారిచేత ఈ పంచాయతీ రోడ్డు రిపేరింగు పనులు పూర్తిచేయుటకు ది. 22-12-75 వ తేదీ సోమవారము మధ్యాహ్నము 2-00 గంటలకు సీల్డు టెండర్లు పంచాయతీ రిజిస్టరు కంట్రాక్టరులచేత స్వీకరింపబడి అదేరోజు మధ్యాహ్నము 2-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున వదరు టెండర్లు తెరవబడును. మిగతా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు అన్నివేళలందు తెలుసుకొనవచ్చును. నిర్ణయించిన ధరావతు పంచాయతీ ఆఫీసులో జమకట్టి రసీదు టెండరుకు జత పర్చవలెను.

26 పనులు—ఎస్టిమేటు మొత్తం రు. 35,000/—లు.

(సం) కె. శామ్యూల్
తే 12-12-75 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (ప్రజాపనుల శాఖ)

గుమ్మడిగెడ్డ ఆనకట్ట-శ్రీకాకుళం జిల్లా

టెండరు నోటీసు నెం. 39/75-76, తేదీ: 29-11-75

ఈ క్రింద సుదహరించిన పనులు చేయుటకు రెండవ తరగతి మరియు అ పైతరగతి రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి మరియు పేరుపొందిన సంస్థలనుండి నిర్ణీత ఫారములలో సూపరింటెండింగ్ ఇంజనీరు (P.W.D.) శ్రీకాకుళం సర్కిల్, శ్రీకాకుళం వారి కార్యాలయంలో తే॥28-1-76 ది సాయంకాలం గం॥ 4-00లు వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఫారము వెల	ఇ.ఎం.డి.	పని పూర్తి కాలము	టెండరు స్వీకరించు తేదీ	టెండరు తెరచు తేదీ	టెండరు అమ్మకపు తేదీ
1	2	3	4	5	6	7	8	9
1.	శ్రీకాకుళం జిల్లా పార్వతీపురము తాలూకాలో గుమ్మడిగెడ్డపై సింగుపురము గ్రామమువద్ద ఆనకట్ట కట్టుట.	రు. 13.500/-	రు. 0.000/-	6 నెలలు	రు. పై 46-35	21-1-76	21-1-76నుండి

పరిశోధనలకు పరికరాలు దేశంలోనే ఉత్పత్తి: శ్రీ నూరుల్ హసన్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, డిసెంబరు 15— వివిధ విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థల పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయపరచడానికి కొత్త ఇన్నుడి శాస్త్రపరికరాల పరిశోధనసర్వీసుపథకాన్ని ప్రభుత్వం ఇవ్వనుందని ప్రారంభిస్తుందని మంత్రి చెప్పారు.

నిర్వహణ్యాలయము కిషిత్ ఇంజనీరింగ్ కాలేజీలో విన్న ఉదయం మూగర్వ ఎలెక్ట్రానిక్ కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ అయన శ్రీ నివయాల ఇచ్చారు.

దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి వివిధ శాఖల మధ్య సహకారం అవసరమని ప్రొఫెసర్ హసన్ శాస్త్రి చెప్పారు.

ఉమ్మడి పరిశోధన సర్వేను ద్వారా సైన్స్, టెక్నాలజీ శాఖల మధ్య, పారిశ్రామిక పరిశోధనా మండలి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, విద్యా మంత్రిత్వశాఖ, ఇతర సైన్స్, టెక్నాలజీ శాఖల 'సంస్థల మధ్య సహకారం ఎలా పెంపొందించగలిగిందని ఆయన అన్నారు.

దేశ అవసరాలను తీర్చడానికి పరికరాలను దేశంలో అభివృద్ధిచేసి, ఉత్పత్తి చేయవలసిన అవసరం గురించి అయన వివరించి, పరిశ్రమలు ఇంతవరకు ఏ దిగుమతి చేసుకున్న పరికరాలను పూర్తిగా ఉపయోగించుకోవటంతోపాటు, విదేశీమారక ద్రవ్యం పొదుపుచేయడానికి పరికరాల దిగుమతి తగ్గించటం తప్పనిసరి అని శ్రీ హసన్ చెప్పారు.

మన దేశంలో వివిధ రంగాలలో కారీరక శ్రమను, మానసిక శ్రమనుంచి విడదీసినందుకు అయన ఓచారం వ్యక్తం చేశారు. శారీరక, మానసిక శ్రమలమధ్య సరియైన సమన్వయానికి వివిధశాఖలు, నిపుణుల సంస్థలమధ్య సమన్వితి సమన్వయం, సహకారం వుండాలని అయన కోరారు.

శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ప్రధానంగా ఈ లక్ష్యానికి ప్రాధాన్యత ఇవ్వనందువల్ల పరికరాల పరిశోధనలో దేశం ముందుకుపోలేదని కేంద్రమంత్రి చెప్పారు.

జాతీయాభివృద్ధి విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఈ ఓపయం గురించి శ్రద్ధ వహించాలని శాస్త్రవేత్తలను, సాంకేతిక నిపుణులను అయన కోరారు.

సివిల్ ఇంజనీరింగ్ శాఖ కొత్త భవనాలకు ప్రారంభోత్సవం

అంతకుముందు సివిల్ ఇంజనీరింగ్ శాఖ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రొఫెసర్ హసన్, ఇంజనీరింగ్ కళాశాలలు సైన్స్, టెక్నాలజీకళాశాలల సహకారంతో నవీ భేయాలని, సైన్స్, టెక్నాలజీ కాలేజీలు సోషల్ సైన్స్, హ్యూమానిటీస్ శాఖల సహకారంతో పనిచేయాల్సిన అవసరం గురించి అయన చెప్పారు.

అటువంటి సహకారంవల్ల తక్షణ జాతీయ సమస్యలకు ఉమ్మడి పరిష్కారాలు కనుగొనటానికి వీలుకలుగుతుందని మంత్రి చెప్పారు. అన్ని శాఖలు సహకారంతో చురుకుగా పనిచేయవలసిన అవసరం గురించి కూడా శ్రీ ఎం.ఆర్. అప్పారావు అయన చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం వైస్-చాన్సలరు శ్రీ ఎం. ఆర్. అప్పారావు మాట్లాడుతూ, సివిల్ ఇంజనీరింగ్ శాఖలో వాతావరణ కాలుష్య నివారణ కోర్సులు ప్రారంభించడానికి పర్మిషనిచ్చినట్టు వెల్లడించారు. అందుకు పార్టిషిపేషన్ కి యాపొందిస్తున్నట్టు కూడా అయన చెప్పారు.

సివిల్ ఇంజనీరింగ్ శాఖ పురోగతిని, పరిశోధన కార్యక్రమాలను వైస్-ఛాన్సలర్ వివరించారు.

ఈ పరిశోధన పరిశ్రమను విశాఖపట్నం అభివృద్ధికి ఉపయోగించాలనేది దీని లక్ష్యమని అయన చెప్పారు.

విశ్వవిద్యాలయపు ఇంగ్లీషు శాస్త్రానికి ప్రత్యేకంచేసిన ఇంజనీరింగ్ ప్రయోగశాల, ప్రభుత్వ సంస్థల కోర్కెపై విశాఖపట్నం చుట్టూ పెక్కు మార్గ ఇంజనీరింగ్ పరిశోధనలు చేపట్టినట్టు శ్రీ అప్పారావు తెలియజేశారు. ఇందుకు కొన్ని ప్రత్యేక పరికరాలు అవసరమని, అవి దేశంలో లభ్యంకావని, విదేశీసహకారంతో మొదటిపరికరం డిజైన్ చేసి, తయారుచేసినట్టు ఆ పరికరాన్ని విశాఖపట్నం జిల్లాలో భూకంప మండలాన్ని గుర్తించడానికి ఏర్పాటుచేసినట్లు శ్రీ అప్పారావు తెలియజేశారు. ఆ పరికరం ఏర్పాటుచేసినప్పటినుంచి వివిధ స్థాయిలలో ఆరు భూకంపాలను రికార్డు చేసినట్టు వైస్-ఛాన్సలర్ చెప్పారు.

మలీ ఇయిట్ వద్ద రాయచూర్ పాసింజర్ ఆగే ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 15 — అనంతపురంలోని ప్రయాణీకుల సౌకర్యార్థం, వాడి - వికారాబాద్ సెక్షన్‌లోని మల్‌కయిడ్ రోడ్ స్టేషన్ వద్ద 39వ నంబరు బ్రాకెట్టూరు - సికింద్రాబాద్ పాసింజరు యీ నెల 15వ తేదీ నుంచి విరిచే యేర్పాటు దక్షిణమధ్య రైల్వే చేసింది. ఆ రైల్వే కార్యాలయం మొన్న విడుదల చేసిన ప్రకటనలో యీ సంగతి వున్నది

ఆ తేదీ నుంచి ఆ రైలు మల్‌కయిడ్ స్టేషన్ నుంచి ఉదయం 5.51కి బయలు దేరుతుందని ఆ ప్రకటనలో వున్నది.

గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల విస్తరణ

వరంగల్లులో కలెక్టరు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, డిసెంబరు 15— స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆడిటోరియంలో మొన్న బ్యాంకర్స్ క్లబ్బువారు "కస్టమర్స్ సర్వీసెస్" గురించి నిర్వహించిన గోష్ఠిని జిల్లాకలెక్టరు శ్రీ నసరీషన్ రే ప్రారంభిస్తూ ఈ విషయంగా గోష్ఠులను నిర్వహించకపోవడం వల్ల ప్రజల పొదుపు డబ్బుకాలు బ్యాంకుకి సిబ్బందికి ఇష్టకావడం, బ్యాంకు సిబ్బందికి ఎదుర్కొంటున్న పరిపాలనా సంబంధమైన ఇబ్బందులు ప్రజలు అర్థం చేసికొనే అవకాశం ఏర్పడి అపోహలు తొలగిపోతాయని అభిప్రాయపడ్డారు.

గ్రామీణ ప్రాంతాలలో ఇదుగుపడ్డాక భారీకి, పన్నుకాటు రైతులకు వ్యవసాయ ప్రధానమైన పరిశ్రమలకు ఋణ సహాయాన్ని అందచేయడంలో బ్యాంకులు మరింత చొరవ చూపవలెనని. గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకులను విరివిగా విస్తరించవలెనని శ్రీనసరీషన్ రే విజ్ఞప్తి చేశారు.

బ్యాంకర్స్ క్లబ్బు అధ్యక్షులు, వరంగల్లు స్టేట్ బ్యాంకుకి మేనేజరు శ్రీ రామారావు స్వాగతం పలికారు.

గ్రామీణ ప్రాంతాలలోని దుర్బల వర్గాల అభివృద్ధికోసం జరుగుతున్న కార్యక్రమాలకు బ్యాంకులు పూర్తిగా తోడ్పడవలెనని శ్రీ జనార్దనరెడ్డి వక్కాణించారు.

శ్రీ ని లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ఒకే ప్రదేశంలో బ్యాంకులు పోటీలుపడి ఒకరి తరువాత మరొకరు తమ శాఖలను విస్తరించడం అనవాయితీ అయినదని, ఇందువల్ల ఇతర ప్రాంతాలలో పరపతి సౌకర్యం కొరత ఏర్పడుతున్నదని హెచ్చరించారు.

ఆదివారాలలోకూడా బ్యాంకులను తెరవవలెనని, అనవసర కాలహరణం జరుగకుండా తరచుగా డబ్బు పంపిణీ జరిగేటట్టు చూడవలెనని శ్రీ కె. సీతారాం సూచించారు.

మాజీ శాసనసభ్యులు డాక్టరు టి.ఎస్. మూర్తి దుర్బలవర్గాలవారికి వ్యక్తిగత పూచీకత్తులతో ఋణాలను ఇవ్వవలెనన్నారు.

పి జి సెంటర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసరు శ్రీ తేమ్ము మాదరేధరుగా వ్యవహరించారు.

సర్వశ్రీ కేశవరావు, జగన్ మోహన్ రెడ్డి, టి. వి. ఆర్. మూర్తి, కోటేశ్వర స్వామి తదితరులుకూడా ప్రసంగించారు. బరోడా బ్యాంకు మేనేజరు శ్రీ భాస్కర రావు వందనసమర్పణం చేశారు.

రైతుల నుంచి నేరుగా ధాన్యం సేకరణ

రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ ప్రభాకరరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 15—రైతుల నుంచి గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే నేరుగా ధాన్యం సేకరించడానికి ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ చెంగల రాయుడు భారతకృషిక్ సమాజ్ అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ పోలీస్ చైర్మన్ శ్రీ కె ప్రభాకరరెడ్డి విజ్ఞప్తిచేశారు.

ధాన్యాన్ని సేకరించడంలో ప్రభుత్వం మధ్యదళారులను తొలగించి ఇటీవల ఏర్పడిన సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా సేకరి చాలని శ్రీ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కాకినాడకార్మికులకు శిక్షణ తరగతులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 15— స్థానిక శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టుకు చెందిన కార్మికుల ప్లాంటుషాపు లేబర్ కమిటీ సభ్యులకు వారం రోజులపాటు ఇచ్చే శిక్షణ తరగతులకు ఇటీవల జిల్లా పరిశ్రమల సంబంధాల శాఖాధికారి శ్రీ కె. పురుషోత్తమరావు ప్రారంభోత్సవం చేశారు.

విశాఖపట్నం వర్కర్సు ఎడ్యుకేషన్ సెంటరు ఆధ్వర్యాన ఈ తరగతులను నిర్వహిస్తున్నారు.

ట్రాన్స్‌పోర్టు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఫలసపల్లి సత్తిరాజు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ చెరియన్ రాక

కాకినాడ, డిసెంబరు 15 — సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు ఎం.ఎ. చెరియన్ ఇటీవల తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు విచ్చేసిన సందర్భంగా జిల్లా. టౌన్ ప్యాసింజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన పైడా వలమయ్య సత్రంలో సభ జరిగినది.

సభకు అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ పి.వి. బాబో అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. కృష్ణాజీ అసోసియేషన్ కార్యక్రమాలను వివరించారు.

పెక్కు సంస్థల తరఫున ప్రముఖులు ప్రసంగించిన పిదప శ్రీ చెరియన్ మాట్లాడుతూ, ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగుపరచడానికి తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు.

శ్రీ చెరియన్ పెంపు దివస్తున్న కడు రిధుల్ సూపరింటెండెంటు శ్రీ రామకృష్ణన్, సీనియరు డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ డి. జగన్నాథం, ఎ టి ఎస్. శ్రీ కె. వెంకటరావు కూడా వచ్చారు.

కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న గవర్నరు శ్రీ ఎస్. ఓబులరెడ్డి. ఫొటోలో కలెక్టర్ శ్రీ వి గోవిందరాజన్ను, డి ఆర్. ఓ. శ్రీ ఎం. వి. ఎస్ ప్రసాద్‌ను కూడా చూడవచ్చు

భీమసింగి చక్కెర ఫ్యాక్టరీలో వచ్చే ఏప్రిల్ నుంచి ఉత్పత్తి

—గవర్నరు శ్రీ ఓబులరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, డిసెంబరు 15— ఈ జిల్లాలో సహకార రంగంలో అలుదివపడిన భీమసింగి చెక్కెర ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరం ఏప్రిల్ నుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుంది, ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరంలోని కొమరంలో ఆ ఫ్యాక్టరీ నిర్మాణస్థలం వద్ద నిన్న జరిగిన ఫ్యాక్టరీ సభ్యులసమావేశంలో గవర్నరు శ్రీ ఎస్. ఓబులరెడ్డి ఫ్యాక్టరీ ఆవరణలో నిర్మించిన అతిథి గృహానికి ప్రారంభోత్సవం చేసిన తర్వాత ఈ సంగతి ప్రకటించారు. గవర్నరు తన ప్రసంగంలో మిగతావాణిజ్య సంస్థలకంటే అధిక లాభసాటిగా వుంటుంది. కాబట్టి చెరకు తోటలను ఇతోధికంగా వేయవలసిందిగా ఫ్యాక్టరీ పాలకవర్గంలోని కర్షక సభ్యులను ఉద్బోధించారు.

గవర్నరు తన ప్రసంగం కొనసాగిస్తూ ఈ ఫ్యాక్టరీ తన పాలకవర్గం సభ్యుల సౌకర్యానికి సొంత విశ్రాంతి కేంద్రాన్ని ప్రారంభించాలని సంకల్పించిందని చెప్పారు

అంతకుముందు ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ కె జయభారత రెడ్డి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె రామబాబులను వెంటపెట్టుకుని ఫ్యాక్టరీ నిర్మాణం పని ఎలా జరుగుతున్నదీ తనిఖీచేసి డైరెక్టర్లతో గవర్నరు చర్చలు జరిపారు

సర్వశ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు యు. ఎస్ ఎన్. రాజు, అన్నన్నదొర. పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. సాంబశివరాజు శాసనసభ్యుడు శ్రీ ఎల్. ఎన్. రాజు, శ్రీ ఎస్.ఎస్. పాత్రుడు శ్రీ పి మాధవ వర్మ సమావేశంలో పాల్గొన్నారు.

పశ్చిమగోదావరిజిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎన్నికలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఏలూరు, డిసెంబరు 15—పశ్చిమ గోదావరి జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగా శాసనసభ్యుడు శ్రీ పాలె వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా శాసనసభ్యుడు శ్రీ డి. కామేశ్వరరావు ఎన్నికైనారు

బ్యాంకు డైరెక్టరుగా శాసనసభ్యులు కె. రాములు. వంకా సత్యనారాయణ వరకాల శేషావతారం: మొబత్తి రామ మోహనరావు, ఎ హనుమంతరావు. కె. విజయనరసింహరాజు ఎన్నికైనారు.

మార్కెటింగ్ సొసైటీ

పశ్చిమగోదావరిజిల్లా మార్కెటింగ్ సొసైటీకి ఈ దిగువవారు ఎన్నికైనారు: అధ్యక్షులు: శాసనసభ్యులు శ్రీ బెజవాడ, ఉపాధ్యక్షులు: శ్రీ జి. సత్యనారాయణమూర్తి. డైరెక్టరు: శ్రీ ఎ. శ్రీరాములు. శ్రీ బి విజయకుమార్‌రాజు. శ్రీ దండు పెరయ్య. శ్రీ జిగిండి హరిరావు గజోయ్య. శ్రీ ఈలి ఆంజనేయులు. శ్రీ గొట్టుముక్కల వెంకన్న.

సంద్యాల బార్ అసోసియేషన్ ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంద్యాల, డిసెంబరు 15— ఇటీవల కర్నూలుజిల్లా సంద్యాల బార్ అసోసియేషన్‌కు ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు;

అధ్యక్షులు: శ్రీ డి. శ్యామరావు. కార్యదర్శి: శ్రీ ఎం. పంజీవరెడ్డి. సంయుక్తకార్యదర్శి: శ్రీ పి. సుందర రాజ్. కోశాధికారి: శ్రీ పి. రామయ్య.

విద్యార్థుల సంఘం

సంద్యాల, డిసెంబరు 15— ఇటీవల స్థానిక పి. ఎస్. సి. కె. వి. ఎస్. సి. ప్రభుత్వ ఆర్స్. సైన్సుకాలేజి విద్యార్థుల యూనియన్‌కు శ్రీ ఎస్. జీవరత్నం డాస్ (కర్నూలు ఎస్. టి. బి. సి. కాలేజి ప్రిన్సిపాల్) ప్రారంభోత్సవం చేశారు.

సభకు ప్రిన్సిపాల్ శ్రీ బి. నరసింహారావు అధ్యక్షత వహించారు. విద్యార్థి యూనియన్ ప్రెసిడెంటు శ్రీ ఇ. ఇ. నరసింహారెడ్డి స్వాగతం పలికారు. సెక్రటరీ ఖుషారి వార్షికోత్సవ యూనియన్ కార్యక్రమాలను వివరించారు.

విద్యార్థుల పాఠక్రమేతర పరిజ్ఞానం శ్రీ డాక్టర్ అలీ వందన సమర్పణ చేశారు.

కుష్ఠు రోగుల పునరావాస కేంద్రం

రాష్ట్ర గవర్నర్ సందర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 15— రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఓబులరెడ్డి ఇటీవల రంపచోడవరానికి వెడుతూ త్రోవలో ఇక్కడి కొనేరుసేతలో నిషేధ విజయ సత్యం నిర్వహిస్తున్న కుష్ఠువుల్ధవునరావాస కేంద్రాన్ని సందర్శించి కేంద్రం వారు లకు దుప్పట్లు పంపిణీ చేశారు.

కుష్ఠువుల పునరావాస కేంద్రంవద్ద నిషేధ విజయసత్యం. గవర్నరు శ్రీ ఓబులరెడ్డికి స్వాగతంచెప్పి అయనను పుష్పమాలాంకృతుని చేశారు

శ్రీ వివేకానంద కుష్ఠువుల సహాయ సంఘం కార్యదర్శి డాక్టర్ మండవల్లి మల్లికార్జునరావు దాన్ని గవర్నర్ శ్రీ ఎస్. ఓబులరెడ్డికి బహుమతిగా రాజమండ్రి తాలూకా నిజామనగరం సమీపంలోని శ్రీ వివేకానంద పునరావాసం శిక్షణ కేంద్రానికి తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు నుంచి 18-15 ఎకరాల భూమి 6500 రూపాయల మొత్తం విరాళంగా లభించాయని, ఆ మొత్తంతో ఒక దానిని తవ్వించడం జరిగిందని తెలిపారు.

కుష్ఠు రోగులకోసం ఇక్కడ ఏర్పాటైన ఈ పునరావాస కేంద్రాన్ని ఒక ఆదర్శ సంస్థగా అభివృద్ధి చేయడానికి అరికి సహాయం చేయవలసిందిగా కోరుతూ కేంద్ర సాంఘిక సంక్షేమశాఖకు, విజాంధర్మనిధి సంస్థకు దరఖాస్తులు పెట్టడం జరిగిందని, ఆ దరఖాస్తులు మీద అరికి సహాయం అందేటట్టు చూడవలసిందిని డాక్టరు రావు గవర్నరును కోరారు.

ఈ విషయాన్ని పరిశీలిస్తానని గవర్నరు శ్రీ ఓబులరెడ్డి వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

తరువాత రాష్ట్ర గవర్నరు శ్రీ ఓబులరెడ్డి. ఇక్కడ ప్రీస్కూల్ కాలేజి సమీప రెవరెండ్ కె ప్రశాంతకుమార్ నిర్వహిస్తున్న సహోదర సంఘ అస్పత్రిని సందర్శించగా అయనకు అస్పత్రి వ్యవస్థాపకుడు శ్రీ ప్రశాంతకుమార్ స్వాగతం చెప్పారు.

గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి ఇటీవల కడియంలో తన కార్యక్రమాలను పూర్తి చేసికొని విశ్రాంతి తీసుకొనడానికి దేవేశ్వరంలోని కాటన్ గెస్ట్ హౌస్‌కు రావడానికి బయలు నాలుగు మైళ్ళ దూరాన ట్రంక్ రోడు పక్క వున్న గవర్నమెంట్ హెడ్ క్వార్టర్సు ఆస్పత్రికి వెళ్ళి దానిని సందర్శించారు

నవభారతి గురుకులం వార్షికోత్సవం

కాకిన మండలి సభ్యుడు శ్రీ అన్నీదు బుల్లయ్య 35 సంవత్సరాలక్రితం ఇక్కడి పెలకొల్పిన నవభారతి గురుకులం రజతోత్సవం సభకు రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఓబులరెడ్డి అధ్యక్షత వహిస్తూ ఈ విద్యా సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు శ్రీ బుల్లయ్యను అభినందించారు. దేశంలో ఈమాదిరి గురుకులసంస్థలను అధికసంఖ్యలో ఏర్పాటు చేయడం అవసరం అని అయన అన్నారు. బాలికల పాఠశాలనుకూడా ప్రారంభించవలసిందిని గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి శ్రీ బుల్లయ్యకు సలహా ఇచ్చారు.

తొలుత గురుకులం కరస్పాండెంటు శ్రీ బుల్లయ్య గవర్నర్‌కు స్వాగతం చెప్పారు. స్కూలు హెడ్మాస్టరు శ్రీ లక్ష్మీరాజు సంస్థ నివేదికను చదివారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి.

పశ్చిమ గోదావరి కళాకారుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, డిసెంబరు 15 — పశ్చిమ గోదావరిజిల్లా నృత్య, నాటకవృత్తి కళాకారుల సభ తణుకులో జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు అధ్యక్షతన ఇటీవల జరిగినది

డాక్టరు తేలది నరసింహారావు సభను ప్రారంభిస్తూ కళాకారులు తమ ప్రదర్శనలలో ఉన్నత ప్రమాణాలను సాధించవలసినదిగా హెచ్చరించారు.

శ్రీమతి పార్లిమ తదితరులు ప్రసంగించి కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

సభవారు ఇటీవల మృతి చెందిన శ్రీ రేలంగి వెంకట్రాయయ్య మృతికి జోహారులర్పించారు.

ఇటీవల దేవాదాయ కమిషనరు దేవాలయాలలో కళ్యాణోత్సవాల సందర్భంగా భరతనాట్యాలు, నాటకాలు, సంగీత కచేరీలు నిషేధిస్తూ ఉత్తర్వులు ఇచ్చినందున అనేకమంది కళాకారులు చాలా ఇబ్బందిపడుతున్నారని, వెంటనే ఉత్తర్వు రద్దుచేయవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

శ్రీ కోరాడ నరసింహారావు అధ్యక్షులు. శ్రీ వల్లూరి ఆంజనేయరాజు, శ్రీ పి. వి. భీదం, శ్రీ మజ్జి రామారావు ఉపాధ్యక్షులు, శ్రీ కానిగ సుబ్బారావు ప్రధాన కార్యదర్శి, శ్రీ మాదాసు నరసింహారావు కోశాధికారి. ముగురు ఉపకార్యదర్శులను, మరి 13 మంది కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నారు.

వరంగల్లు జిల్లాలో 50 వేల హెక్టారులో మిశ్రమజాతి పైరు

వరంగల్లు, డిసెంబరు 15— వరంగల్లు జిల్లాలో వారీ ఎంటల కాలంలో 50 వేల హెక్టార్ల భూమిలో, హెచ్చు రాబడి నిచ్చే మిశ్రమ జాతిరకాల ఎంటల సాగు కింకికి తీసుకొని రావడం జరుగుతుందని మొన్న ఇక్కడ జరిగిన ప్రధాని కొత్త అర్థిక కార్యక్రమం అమలు రివ్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు తెలిపారు. రైతులకు 110 లక్షల రూపాయల మేరకు ఋణ సౌకర్యాలు కల్పించినట్లు అయన చెప్పారు.

సాంస్కృతిక సంస్థ

కాకినాడ, డిసెంబరు 15— స్థానిక పి. ఆర్. ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఇటీవల శ్రీ నివాస విద్యార్థుల కల్చరల్ అసోసియేషన్‌ను ప్రారంభించారు శ్రీ వాణింగపల్లి రాజనరసింహారావు అధ్యక్షులుగా. శ్రీ ఎం. ఆర్. మోహన్ కుమార్, కార్యదర్శిగా, శ్రీ ఎ వి. ఎస్. రమణమూర్తి కోశాధికారిగా ఎన్నికయారు.

కళాభారతి

అమలాపురం, డిసెంబరు 15— స్థానిక "కళాభారతి" ఆధ్వర్యాన జిల్లా పరిషత్తు హైస్కూలు భవనంలో ఇటీవల సాంఘిక నృత్య ప్రదర్శనలు జరిగాయి. అమలాపురం ఆర్. డి. ఓ శ్రీ వి. రామమూర్తి అధ్యక్షత వహించారు. డి. వై. ఎస్. పి. శ్రీ కె. మాధ్యంరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

స్థానిక కళాశాల విద్యార్థులకు కళాభారతి నిర్వహించిన వక్తృత్వం సంభాషణం పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు డాక్టరు పి. వి. సత్యవతి బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ వి. రామకృష్ణ తొలుత స్వాగతం పలికారు. కళాభారతి కార్యదర్శి శ్రీ కూచిమంచి సుబ్రహ్మణ్యం తమసంస్థ ఆశయాలను వివరించారు. శ్రీయుతులు పి. ఎల్. ఎన్. శాస్త్రి. పి. వి. రమణశర్మ. టి. ఆర్. సోమయాజులు. డాక్టరు మందా సుబ్బారావు ప్రసంగించారు. కళాభారతి అధ్యక్షులు శ్రీ ఎస్. రామచంద్రరావు వందనసమర్పణ చేశారు.

పల్లెలు - బస్తీలు

రాజంపేట

కడప జిల్లా రాజంపేట సమితికిచెందిన కంభాలమడుగులో యువకులు ఇటీవల శ్రీ బి. మురళీధర్ అధ్యక్షతన సమావేశమై 'శ్రీ మహాత్మ' యువజన సంఘాన్ని ఏర్పాటుచేసుకొన్నారు. వంచాయతీ సర్పంచ్ శ్రీ తోట నరసయ్య. శ్రీ నగిరి భాలయ్య ఉపన్యసించారు. ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: శ్రీ జి. నారాయణరాజు ప్రెసిడెంటు. శ్రీ డి. నరసింహులు వైస్‌ప్రెసిడెంటు. శ్రీ ఎన్. సుబ్బరాయుడు సెక్రటరీ. శ్రీ ఎం. వెంకటేశు జాయింట్ సెక్రటరీ. శ్రీ ఆర్. రామచంద్రరాజు క్యాషియర్.

తుని

తూర్పుగోదావరి జిల్లా అన్నవరం గ్రామానికి చెందిన అయ్యపరాజు కొత్త పల్లిలో యువజన సంఘం ప్రథమ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ ఎంపాయితీ సర్పంచ్ శ్రీ గోపుల గోపాలకృష్ణ కుంటు, మత విమర్శన లేని శ్రేయోరాజ్యానికి యువజన సమాజాలు పునాదులు కావలసిన్నారు. శ్రీ పోకల జగ్గారావు అధ్యక్షులు శ్రీ అకుల సింహాచలరావు ఉపాధ్యక్షులు, శ్రీ కామిరెడి వెంకటనుబ్బారావు కార్యదర్శి, శ్రీ ముత్తా చక్రం సంయుక్త కార్యదర్శి శ్రీ గాదిబోలారావు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హుజూరాబాద్

రాష్ట్ర స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న అంతర్జిల్లా వాలీబాల్ టోర్నమెంటుకు కరీంనగర్ జిల్లా మండి ఎంపికచేసిన జట్టుకు కావలసిన డబ్బు సహాయాన్ని హుజూరాబాద్ సమితి అధ్యక్షులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కేతిరి రాయిరెడ్డి ఇటీవలఅందచేశారు.

మార్కాపురం

కీ రిశేషులు ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు రెండవ వర్ధంతి సందర్భంగా ఎకశాంగ జిల్లా మార్కాపురం విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్‌వారు, సబ్ ఇ. ఆర్. ఓ. ఆఫీసు ఆవరణంలో ఇటీవల జరిగిన సభకు శ్రీ చీమలమర్రి రాఘవయ్య అధ్యక్షత వహించారు. సెక్రటరీ శ్రీ కె. హరిశంకరశాస్త్రి స్వాగతం పలికారు. పెక్కుమంది ప్రసంగించారు.

రాజమండ్రి

హోటల్ పనివారల సంఘం సమావేశం ఇటీవల స్థానిక తిరువతిరాయ కాంగ్రెస్ భవనంలో జరిగినది. ఈకింది కార్యవర్గాన్నివారు ఎన్నుకున్నారు: శ్రీకల జరిగి రామారావు గౌరవ అధ్యక్షులుగా, శ్రీ కె. వి. వెంకటరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. గంగరాజు కోశాధికారి.

రావులపాలెం

అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ లైన్ స్టాఫ్ నాలుగవ తరగతి నూతన బ్రాంచి మహాసభ ఇటీవల తూర్పు గోదావరి జిల్లా అనపర్తి టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆవరణలో డివిజన్ అసిస్టెంటు సెక్రటరీ శ్రీ కె. కమలాకరరావు అధ్యక్షతన జరిగినది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: ప్రెసిడెంటు శ్రీ సి హెచ్. నరసింహమూర్తి. వైస్ ప్రెసిడెంటు శ్రీ ఎం. రామారెడ్డి. సెక్రటరీ శ్రీ బి. వీర్రాజు, అసిస్టెంటు సెక్రటరీ శ్రీ ఎస్. వెంకటరెడ్డి, ట్రెజరరు శ్రీ ఎస్. నాగేశ్వరరావు. అసిస్టెంటు ట్రెజరరు శ్రీ పి. సత్యనారాయణ. ఆర్గనైజింగు సెక్రటరీ శ్రీ వి. బాబూరావు. ఆడిటరు శ్రీ పి. రామకృష్ణరావు.

పిఠాపురం

జూనియర్ కాలేజీలో "సోషల్ సర్వీస్ లీగ్"కు ప్రముఖ వ్యాపారి శ్రీ ఎడింపల్లి వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ రామమూర్తి స్వాగతం పలికారు. లెక్చరర్లు శ్రీ ఎస్. జె. బాషా. శ్రీ సుబ్బారావు ఉపన్యసించారు. శ్రీ అల్లు మల్లు విజయకుమారుడు సెక్రటరీగా ఎన్నుకున్నారు.

కరీంనగర్

ఇటీవల కరీంనగర్ జిల్లా పశుసంవర్ధన శాఖలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తం రు. 1540లను ప్రోగు చేసి ప్రధాని సహాయనిధికి విరాళంగా ఇచ్చారని జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ ఎస్. అచ్యుతకుమార్ తెలియచేశారు.

అమలాపురం

తాలూకా ఆఫీసుసిబ్బంది తమ ఒక్కరోజు జీతం 350 రూపాయలను ప్రధాని జాతీయసహాయనిధికి విరాళంగా ఇచ్చారు.

కొబ్బరి ఉత్పత్తిదార్ల సహకార సంస్థ

ముమ్మడివరం తాలూకాలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, డిసెంబరు 15— ఇటీవల తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరంల

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, డిసెంబరు 15—

బంగారం స్టాండర్డ్	539-50
వెండి (.999)	1,098-00
(.916)	1,093-00

మద్రాసు, డిసెంబరు 15—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	555-00
వెండి కిలో	1,120-00
పదిగ్రాములు	11-30

చక్కెర

మద్రాసు, డిసెంబరు 15—

వంద కిలోల బస్తా	418-00
	420-00

అపరాలు

విజయవాడ, డిసెంబరు 15—

మినుములు క్వింటాల్	188-00
నెనగలు	200-00
పెసలు	127-00
కందులు	158-00
ధనియాలు	500-00

ధాన్యం

మసూరి (కొత్తది)	92-00
అక్కుపప్పు	83-00
బియ్యం మసూరి (పాతది)	190-00
అక్కుపప్పు	160-00

గుడివాడ, డిసెంబరు 15—

మసూరి ధాన్యం (కొత్తది)	88-00
అక్కుపప్పు	80-00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవరకం	152-00
మూడవ రకం	135-00

నూనె

వేరుసెనగ నూనె	565-00

ఆరబ్ ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరణ

పశ్చిమాసియాలో సుస్థిరశాంతికి అవసరమని ఫ్రాన్సు, ఈజిప్టు అధ్యక్షుల స్పష్టీకరణ

కయిరో, డిసెంబరు 15— అరబ్ ప్రాంతాలనుంచి ఇజ్రాయెల్ ఉపసంహరణ, పాలస్తీనా రాజ్యం అవతరణతో పశ్చిమాసియాలో సుస్థిరశాంతికి వెంటనే ఒప్పందం జరగవలసిన అవశ్యకత కలదని ఫ్రాన్సు, ఈజిప్టులు నిన్న అంగీకరించాయి.

ఈజిప్టులో ప్రెంచి ప్రెసిడెంట్ గిస్కార్ అయిదురోజుల పర్యటన ముగిసిన అనంతరం విడుదలైన సంయుక్త ప్రకటనలో తగిన అంతర్జాతీయ హామీలతో శాంతిఒప్పందం జరగాలని గిస్కార్డ్. సాదత్‌లు అభిప్రాయపడ్డారు. అట్టి ఒప్పందంలో పాల్గొనడానికి ఫ్రాన్సు సిద్ధంగా వున్నదని ఆ ప్రకటనలో తెలియజేశారు.

పశ్చిమాసియా వివాదం మొత్తానికి పరిష్కారం కనుగొనవలసిన అవశ్యకత కలదని నాయకులిద్దరు అంగీకరించారు.

అట్టి ఒప్పందానికి 1967 నుంచి తన ఆక్రమణలోవున్న అరబ్ భూభాగాల నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకొనాలని, ఆ ప్రాంతంలోని దేశాల శాంతియుత మనుగడకు హక్కు కల్పించాలని, సరిహద్దుల గుర్తింపు జరగాలని, పాలస్తీనా ప్రజలకు స్వతంత్ర రాజ్యం నెలకొల్పుకొనడానికి హామీ వుండాలని ఆ సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రెసిడెంట్ గిస్కార్డ్ పత్రికలవారితో మాట్లాడుతూ తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనడానికి పాలస్తీనా ప్రజలకు స్వేచ్ఛ నివ్వాలని కూడా చెప్పాడు.

పత్రికా గోష్ఠికి ముందు సాదత్, గిస్కార్డ్‌లు "కయిరో ప్రకటన" అనే పేరుతో ఒక స్నేహ ఒప్పందంపై సంతకాలు చేశారు.

మధ్యధరా సముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా వుంచాలన్న ప్రతిపాదనను ఉభయులు అంగీకరించారు.

అవసరమైతే కుటుంబ నియంత్రణకు శాసనం

కేంద్ర ఉపమంత్రి హెచ్చరిక

బొంబాయి, డిసెంబరు 15— కుటుంబ నియంత్రణకు స్వచ్ఛందంగా అంగీకరించకపోతే శాసనం ద్వారా అంగీకరింపచేయడం అవసరం కావచ్చునని కేంద్ర ఆరోగ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఎ.కె.ఎం. ఇషాక్ నిన్న హెచ్చరిక చేశారు.

ప్రజల పరిస్థితి తీవ్రతను గ్రహించగలరని, అలాంటి శాసనం చేయవలసిన అగత్యం ఏర్పడనీయబోరనే అశాభావం ఆయన ప్రకటించారు.

బ్రెయిన్ అపహరించిన టెర్రరిస్టుల లొంగుబాటు

నిర్బంధితు లందరు విడుదల

అమ్‌స్టర్‌డామ్, డిసెంబరు 15—ఈనెల రెండవ తేదీన తాము అపహరించిన బ్రెయిన్ నిర్బంధంలో ఉంచిన వారందరిని విడుదలచేసి, మొలాకన్ టెర్రరిస్టులు నేడు లొంగిపోయారు.

28 మంది నిర్బంధితులు సురక్షితంగా బ్రెయిన్ నుంచి బయటికి వచ్చారు.

కాంబోడియా, థాయ్‌లాండ్ సరిహద్దు సంఘర్షణలు

బాంకాక్, డిసెంబరు 15— కాంబోడియా, థాయ్‌లాండ్ సరిహద్దు సంఘర్షణలలో ఇప్పటికి ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. కాంబోడియా కమ్యూనిస్టుల కైవసమైన నిమ్మట ఇంత తీవ్ర సంఘర్షణలు జరగడానికి ఇదే ప్రథమం.

శ్రీ చవాన్ పారిస్ చేరిక

పారిస్, డిసెంబరు 15— భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడికి వచ్చారు.

అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై మంగళవారంనుంచి ఇక్కడ జరుగనున్న మహాసభలో ఆయన పాల్గొంటారు.

సర్పంచ్ ఎన్నిక

మార్కాపురం, డిసెంబరు 15— ప్రకాశం జిల్లా మార్కాపురం సమితికి చెందిన వై. చెర్లోపల్లి పంచాయతీ సర్పంచ్‌గా ఇటీవల శ్రీ ఎ. రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయారు.



Dr. RAI Sexologist

సుఖదాంపత్య జీవితం పొందండి!

భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్టు

డా. రాయ్ (Govt. Regd. of Hyderabad, Bombay and Bhopal)

శుక్ల నష్టము, శీఘ్రస్కలనము, సుఖవ్యాధులు (V.D) నపుంసకత్వము, హస్తప్రయోగమువలన నరములబల హీనతకు విదేశీ ఎలక్ట్రికల్ మెషిన్‌తోను, మందులతోను చికిత్స చేయబడును.

సంప్రదించువేళలు : ఉ॥ 8 నుండి మ॥ 1 గం॥ వరకు. సా॥ గం॥ 4-00 నుండి రాత్రి గం.9-30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం—అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ—3. ఫోన్ : 74658

మనిషిని దేవతగా మార్చగల చదువా? మట్టిని బంగారంగా మార్చగల వ్యవసాయమా? ఏది గొప్పది? -చూడండి!

సురేష్ ప్రొడక్షన్స్

సోగ్గాడు

ఉత్తమనటుల బి.నాగేశ్వరరావు, బి.రామానాయుడు

దర్శకత్వం: కె.బాపయ్య

డిసెంబర్ 19 విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం: ద్వారకాతిరుమల

(ఏలూరు తాలూకా, పశ్చిమగోదావరి జిల్లా; ఆంధ్రప్రదేశ్ పిన్-534426)

స్వామివారికి సమర్పించబడిన తలనీలాలయొక్క వేలము

దిగువ పేర్కొనబడిన మొత్తములలో స్వామివారికి సమర్పించబడిన తలనీలాలు (జుట్టు)ను దేవస్థానం ఆవరణలో ది 22-12-75 (సోమవారం) సాయంత్రం గం 2-00 ల నుండి వేలం వేయబడును. పొడవు మరియు వెడల్పులు సమానముగా మాత్రమే నీయబడినవి మరియు వాటికయ్యే తరహా దిగువ పేర్కొనబడిన విధంగా అనుకూలమైన గుడ్లలో ఆవరణలో అమ్మకమునకు ఉంచబడినది.

గ్రేడ్	సుమారు పొడవు	సుమారు బరువు కిలోగ్రాములలో	లాట్ల యొక్క సంఖ్య	ప్రతిలాటు యొక్క బరువు కిలోగ్రాములలో	ప్రతిలాటుకు ప్రథమ డిపాజిట్టు
1.	22 సె.మీ మరియు అపైన	1504	8	200	రు. 1,000/-
2.	15 సె.మీ మరియు అపైన	3995	10	300	500/-
3.	15 సె.మీ లోపల	4808	8	600	250/-

2. ది 1-2-1976 నుండి 30-4-76 గాగల మూడు నెలలకు (రెండు రోజులు కలుపుకొని) కేళఖండన షెడ్‌యందు తలనీలాలను పేకరించుట మరియు అప్రైజిటేట్ చేయు హక్కును కూడ పైన చెప్పబడిన తేదీనందు జరుపబడును. ప్రథమ ధరావత్తు : రు 5,000/-

3. పాడదలచుకొన్న పాటదారులు ప్రతి దానికి ఎదురుగా పేర్కొనబడిన విధముగా ప్రథమ ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనుటకు అర్హులు కావలెను. టెండర్లు ఆమోదించబడవు.

ఈ వేలము కమిషను, ఎండోమెంట్సు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదువారిచే ధృవీకరించి మరియు ఆమోదించబడవలసియున్నది. వేలముయొక్క ఇతర షరతులు, నిబంధనలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి నుండి పొందవచ్చును.

ద్వారకా తిరుమల,
ది 1-12-1975.

(సం) డి. యస్. శాస్త్రి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కాబినెట్ సెక్రటేరియట్

(డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ & ఎ. ఆర్.)

మారిషస్‌కు ఎడ్యుకేషన్ ఆఫీసర్ (తెలుగు)

మినిస్టరీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్ వారి ఇండియన్ టెక్నికల్ & ఎకనామిక్ కో-ఆపరేషన్ ప్రోగ్రాం క్రింద రెండు సంవత్సరముల కాలము మారిషస్ ప్రభుత్వమునకు ఒక ఎడ్యుకేషన్ ఆఫీసరు (తెలుగు)ను పంపే ఉద్దేశము ప్రభుత్వమునకు కలదు. బియా బస్సిన్ (మారిషస్‌లోని) టీచర్సు ట్రెయినింగ్ కాలేజీలో స్టూడెంట్ టీచర్లకు తెలుగులో బోధించేందుకు ప్రైమరీ స్కూళ్ళలో తెలుగులో బోధనలో సలహానిచ్చేందుకు మరియు ప్రైమరీ స్కూలు పిల్లలకు తెలుగులో రీడర్స్ తయారుచేసేందుకు సహాయము చేసేందుకు ఎడ్యుకేషన్ ఆఫీసర్ అవసరమై వున్నది.

ప్రోగ్రాంక్రింద పంపబడే వ్యక్తికి ఈ క్రింది వివరాలు అనువర్తించును. (i) భారతదేశంలో పొందే బేసిక్ జీతము. (ii) రు. 840/-నుంచి 1805/-ల మధ్యశ్రేణిలో మారిషస్‌లో ఉద్యోగములో పెట్టబడే ఆఫీసర్లకు అనుమతింపబడే కంపెన్సేటరీ అలవెన్సు, (iii) పిల్లల విద్య అలవెన్సు. (iv) ఉచిత ఫిర్నిష్డ్ అకామిడేషన్ ఎడ్యుకేషన్ ఆఫీసరుగా నియమితులైనవారు వారి కుటుంబమునకు ఇంటర్నేషనల్ పాసేజీ ప్రభుత్వముచే భరించబడును. ఇతర నిబంధనలు మరియు షరతులు మారిషస్‌లో నియమింపబడివున్న నాన్—ఐ. ఎఫ్. ఎస్. అధికారులకు అన్వయింపబడే మాదిరిగానే వుండును.

45 సం॥లకు మించకుండా వయస్సు కలిగి, (1) తెలుగులో బాచలర్స్ డిగ్రీ (2) టీచర్స్ ట్రెయినింగ్ పెట్టుసంవత్సరాల అనుభవము కలిగివున్న వ్యక్తులు వారి విద్యార్హత మరియు అనుభవము పూరి వివరాలతో ఫారిన్ అప్పైంట్‌మెంట్ సెక్షన్ డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ & అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ (క్యాబినెట్ సెక్రటేరియట్), నార్త్ బ్లాకు, న్యూఢిల్లీ—110001 వారికి 20-1-1976 నాటికి చేరాలి.

పైన పేర్కొన్న కోరబడిన రెండు అర్హతలేనివారు దరఖాస్తు చేయనవసరం లేదు. గవర్నమెంటు/క్వాసీ గవర్నమెంటల్ అర్హనైజేషన్ మరియు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ ఉద్యోగులు ప్రోపర్ చానల్‌ద్వారా దరఖాస్తు చేయాలి. అట్టి సందర్భాలలో అడ్వాన్స్ కాపీలు పరిశీలింపబడవు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులు పైభాగాన "రిక్రూట్‌మెంట్ నెం. 2875 మారిషస్" అని వ్రాయాలి.

davp-660 (21)/75



"నా పంట నాట్యమాడుతూంది... జై కిసాన్ ఎరువుల నుండి పచ్చు ధనలాభం చూస్తూ!"

"నేను నా భూమికి తగిన మోతాదులో జై కిసాన్ ఎరువులను వేస్తాను. దీనివల్ల భూమి నాకత్యధిక పంటలనిస్తుంది! వివిధ భూములకు, పంటలకు అనువైన అత్యధికా పోషక ఆహారం జై కిసాన్ ఎరువులందున్నది. ఇవి "జై కిసాన్" చిహ్నం గల ప్రకాశవంతమైన పసుపు రంగు జువారి షాపులలో సులభంగా దొరుకును".

జై కిసాన్...యూరియా, యూరంఫాస్, సంపూర్ణ అధిక దిగబడులకు, అధిక లాభాలకు అత్యంత శక్తివంతమైన ఎరువులు

JAI KISAAN

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు— కర్నూలు, సికింద్రాబాదు, పంజిం, బెంగళూరు, హుబ్లి, నాగపూరు, పూనా.

లింటాస్-ZUA.47-205 TL

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

దిగువ తెలియవర్చబడిన పనులు చేయుటకుగాను పిలువబడిన టెండర్లు పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి మరియు ప్రసిద్ధిచెందిన సంస్థల నుంచి దిగువ సంతకముదారునిచే కోరబడుచున్నవి.

క్ర. నెం.	పనియొక్క పేరు	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ (పని యొక్క సుమారు విలువలో 2%)	టెండరు ఫారము ఖరీదు	పనిపూర్తి చేయు కాలము
	ఖమ్మం జిల్లా (అం.ప్ర.) పసుగూడు వద్ద దిగువ తెలిపు పర్చినవి నిర్మించుట.				
1.	ఇందారిగూడెం-పెల్ట్ కాలనీ వద్ద వర్క్‌మెన్ క్వార్టర్లు-50 బ్లాకులు (రెండు యూనిట్లు గల ఒక బ్లాకు)	రు. 10,00,000/-	రు. 20,000/-	రు. 50/-	కంట్రాక్టు ఇచ్చిన నాటి తేదీ నుంచి ఒక సంవత్సరము
2.	మల్లారం బ్లాకుల వద్ద వర్క్‌మెన్ క్వార్టర్లు – 100 బ్లాకులు మొదటి గ్రూపు (రెండు యూనిట్లుగల ఒక బ్లాకు)	20,00,000/-	40,000/-	50/-	
3.	—డిటో— మల్లారం బ్లాకు వద్ద రెండవ గ్రూపు (రెండు యూనిట్లుగల ఒక బ్లాకు)	20,00,000/-	40,000/-	50/-	
4.	—డిటో— మల్లారం బ్లాకు వద్ద మూడవ గ్రూపు (రెండు యూనిట్లుగల ఒక బ్లాకు)	20,00,000/-	40,000/-	50/-	

1. టెండర్లు తేదీ 25-12-1975 వరకు అందుకొనబడును.
2. టెండర్లు 27-12-1975 నాడు మధ్యాహ్నం 12-00 గంటలకు కొత్తగూడెం నందు తెరువబడును.
3. టెండరు ఫారములు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (సివిల్), ది ఎస్.సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పి. ఓ. వారి కార్యాలయమునందు పనిచేయు దినములలో పనిచేయు వేళలందు అనగా ఉదయం గం. 7-00ల నుండి సాయంత్రం గం. 2-00ల వరకు ఎ.ఎ.ఓ (సి) వారి వద్ద టెండరు ఫారములు కొరకు ఖరీదుగా చెల్లించిన రశీదు చూపి ది. 24-12-1975 వరకు పొందవచ్చును.
4. ఎర్నెస్టుమనీ ఆఫీసు ఆఫ్ ది ఎ. ఎ. ఓ. (సి) కొత్తగూడెం కాలరీస్ పి. ఓ. వారి కార్యాలయమునందు నగదుగా గాని లేక గవర్నమెంట్ సెక్యూరిటీ (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ వారిచేత ఎండార్సు చేయబడిన) చెల్లించాలి. ఎర్నెస్టుమనీ రశీదు లేక సెక్యూరిటీలు టెండరుకు జతపరచాలి. మరియు ఆ విషయము టెండరుగల పిలువేసిన కవరు మీద తెలుపవలెను. అట్లు చేయబడని టెండర్లు చెల్లనేరవు. ఎర్నెస్టుమనీ క్రింద నిల్వ బిల్లులు డిపాజిట్టు మొత్తమును పర్దుబాటు చేయవలెననే అభ్యర్థనలు పరిశీలింపబడవు.
5. కంట్రాక్టు యొక్క సాధారణ నిబంధనలు క్లాజు నెం. 24 పై కంట్రాక్టరులు శ్రద్ధతీసుకోవలెను. సివిల్ వర్క్సుకు వారియొక్క లేబర్‌ను ప్రభుత్వం వారిచే ఆ యా సమయములలో అవరణలో పుంజబడిన మినిమమ్ వేజెస్ యాక్టు ప్రకారము జీతం చెల్లించాలి.
6. కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ & అబాలిషన్) చట్టం 1970 మరియు కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ & అబాలిషన్) జనరల్ రూల్సు 1971 క్రింద కోరబడినట్టు కంట్రాక్టరు లైసెన్సు పొందాలి.
7. ఏ కారణము తెలుపక ఏ టెండరునైనా పాక్షికంగా లేక పూర్తిగా అంగీకరించుటకు లేదా అన్ని టెండరులను నిరాకరించుటకు ఈ క్రింది సంతకముదారు అధికారము రిజర్వు చేసుకొని వున్నారు.
8. టెండరు షెడ్యూలునకు జతపర్చివున్న రిజిస్ట్రేషన్ ఫారమును భర్తీచేసి కంట్రాక్టరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నందు తమ పేరు రిజిస్టరు చేయించుకొని దానిని టెండరునకు జతపరచి పంపవలెను.

కొత్తగూడెం కాలరీస్,
తేదీ 26-11-1975.

ఫర్ జనరల్ మేనేజరు

No. 118/Advt/75-76.

ప్రభుత్వము ఆదేశము నెం॥ 879

ఆహార వ్యవసాయ శాఖ

తేదీ 12-12-1975 అనుబంధము

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా అటవీ ఉత్పత్తుల వ్యాపార క్రమబద్ధీకరణ చట్టము 1971 సం॥ 7వ సెక్షను క్రింద తనకు ఇవ్వబడిన అధికారమును ఉపయోగించి, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు 30వ జూన్ 1976లో అంతమయ్యే సంవత్సరమునకు గాను ప్రభుత్వము, ప్రభుత్వముచే అధికృతులైన అధికారి లేక ఏజెంటు పెంటకపుదారుల నుంచి టీడీ (లేక తునికి) ఆకులు కొనుగోలు చేయుటకు గాను, ఆహార వ్యవసాయ శాఖ వారు తేది : 11-11-1975 తేదీన Ms. No. 800 ఉత్తర్వు ద్వారా ఏర్పరచి 20-11-1975వ తేదీన ఆంధ్రప్రదేశ్ సాధారణ రాజపత్రము రెండవ భాగము నెం॥ 82లో 1154, 1155 పుటలలో ప్రచురించిన వలహా సంఘపు సలహా పొందిన తరువాత ధరలు ఈ క్రింది విధముగా నిర్ణయించినారు.

షెడ్యూలు.

గ్రూపు	6-11-75 తేదీన 43-B నెం. అం. ప్ర. రాజపత్రము రెండవ భాగములో ప్రకటింపబడిన యూనిట్ల వరస సంఖ్యలు.	మొత్తము యూనిట్లు	ప్రభుత్వంకాక ఇతర పెంటకపుదారులకు ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన బస్తా తునికి ఆకులకు ఇవ్వవలసిన ధర
I.	1 నుండి 38, 44, 45, 49 నుండి 51, 57 నుండి 61, 65 నుండి 80, 107 నుండి 110.	(68)	రు. 80/—
II.	39 నుండి 43, 48, 56, 62, 64, 81 నుండి 83, 85, 86, 95 నుండి 106 111 నుండి 118, 140 నుండి 233.	(128)	70/—
III.	46, 47, 52 నుండి 55, 63, 84, 87 నుండి 94, 119 నుండి 139, 234 నుండి 357.	(161)	60/—

కె. సుబ్బారెడ్డి,
జాయింట్ సెక్రటరీ టు ది గవర్నమెంట్.

1569/Advt/75-76/12-12-75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనుల శాఖ

టెండరు నోటీసు నెం: 1/75-76

గోదావరి బేరేజి ప్రాజెక్టుయొక్క డిజైను సూపర్ విజన్ పనులకొరకు దిగువ పేర్కొనబడిన ఇంజనీరింగు సామానులు సరఫరా చేయుటకు సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి.

I ఇంజనీరింగ్ సామానులు :

1.	డ్రాఫ్టింగ్ మెషిన్స్	...	32 Nos.
2.	డ్రాఫ్టింగ్ టేబుల్స్	...	20 Nos.
3.	ఆటోమాటిక్ ప్రింటింగ్ మెషిన్లు	...	1 No.
4.	XEROX కాపీలు (డెవలపర్‌తోకలుపుకొని)	...	1 No.
5.	పోర్టోస్టాట్ కాపీయర్ (డెవలపర్‌తోకలుపుకొని)	...	1 No.
6.	ఎలక్ట్రానిక్ డస్క్ కాలిక్యులేటర్స్	...	40 Nos.

II ఫొటోగ్రాఫిక్ సామానులు :

1.	సైడ్ ప్రొజెక్టర్	...	1 No.
2.	సీసీ ప్రొజెక్టర్	...	1 No.
3.	ఎపిడియాస్కోప్	...	1 No.
4.	మైక్రో ఫిల్మ్ ప్రింటర్ డవలపర్‌తో	...	1 No.
5.	మైక్రో ఫిల్మ్ రీడర్	...	1 No.
6.	కెమెరాలు (రాలిఫెక్స్ లేక సమానమైనది)	...	2 Nos.
7.	టైనాక్యులర్లు	...	4 Nos.

III ఇంజనీరింగ్ స్టేషనరీ :

1.	అమోనియా ప్రింటింగ్ మెషిన్ (ఆటోమేటిక్)	...	1 No.
2.	డూప్లికేటర్లు	...	2 Nos.
3.	ట్రిమ్మర్లు	...	3 Nos.
4.	పేపర్ కటింగ్ మరియు ట్రిమ్మింగ్ మెషిన్లు	...	3 Nos
5.	స్టేప్లింగ్ మెషిన్లు	...	3 Nos.
6.	వర్టికల్ టైపు ప్రెసింగ్ రేక్స్	...	10 Nos.
7.	స్టోరింగ్ రేక్స్	...	15 Nos.
8.	ఫ్రేమింగ్ మెషిన్లు	...	2 Nos.
9.	నంబరింగ్ మెషిన్లు	...	12 Nos.

IV ఎలక్ట్రిక్ టైపు రైటర్లు :

	(ప్రింటింగ్ లెటర్లు)	...	4 Nos.

సీల్డు కొటేషన్లు తీసుకొను ఆఖరు తేదీ 24-12-75.

దిగుమతి చేసుకొనవలసిన వాటికి ఎక్స్‌ఛేంజి రేటు ప్రకారం దాసిని తయారు చేయు దేశముయొక్క కరెన్సీలో కొటేషన్ ఇవ్వవచ్చును.

(సం) ఎన్. ఎస్. మూర్తి,
డిప్యూటీ చీఫ్ ఇంజనీర్.
వర్ చీఫ్ ఇంజనీర్. జి. టి. ప్రొజెక్టు, ధవళేశ్వరం.

1457/Advt/75/10 12-75.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.